18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 30 నవంబర్ 2024 | పేజీలు 13

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో

## సమర్థవంతంగా బందోబస్తు విధులు చేపట్టండి

**ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా... పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోండి**

**బందోబస్తు విజయవంతమయ్యేలా సమిష్టిగా కృషి చేయండి**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, పొరపాట్లు దొర్లకుండా సమర్థ బందోబస్తు విధులు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామానికి విచ్చేస్తున్నారు. ఈనేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే హెూం గార్డుల నుండీ ఉన్నతాధికారులతో నేమకల్లులో శు క్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి జిల్లాకు విచ్చేసింది మొదలు తిరిగి వెళ్లేంత వరకు ఆయా విభాగాలులో చేపట్టాల్సిన బందోబస్తు కోసం సెక్టార్ల వారీగా విభజించారు. ముఖ్యమంత్రి భద్రత కోసం

మిగతా 02 ▸▸




ఇది సత్యసాయి జిల్లా ఐసిడిఎస్‌లోని వ్యవహారం

## అంగన్వాడి కేంద్రం స్థాయిని దిగజార్చిన స్వార్థం!

రొద్దం మండలంలోని పెద్దమంతురు అంగన్వాడి కేంద్రం

ఓ వ్యక్తి కోసం అంగన్వాడి కేంద్రం మినీ అంగన్వాడిగా మార్పు

- **ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అంగన్వాడీ టీచర్‌ను మరో ప్రాంతానికి బదిలీ**

**ఆ వివరాలను ఒక్కసారి పరిశీలిస్తే...**

శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని రొద్దం మండలం పెద్దమంతూరు గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా స్థాయి అధికారులు ఒక వ్యక్తి కోసం ఆ కేంద్రం స్థాయిని తగ్గించేశారు. ఆ గ్రామం లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రానికి పిల్లలు రావడం తగ్గిపోయారని సాకు చూపి, గ్రామంలో చాలా కుటుంబాలు పక్క గ్రామానికి వలస వెళ్లారనే కారణం చూపుతూ అక్కడ కొనసాగుతున్న




03




టీచర్ లేని వెంగళమ్మ చెరువు అంగన్వాడి కేంద్రం

వ్యక్తి స్వార్థం ఎంతటి పనైనా చేస్తుంది అనడానికి ఇది ఒక ఉదాహరణ. సత్యసాయి జిల్లా ఐసిడిఎస్‌లో రోజు రోజుకు ఒక అవినీతి వెలుగులోకి వస్తోంది.ఆ శాఖ అధికారులు ఓ వ్యక్తికి పెద్ద పీట వేయాలనే స్వార్థంతో నిబంధనలలో కొన్ని మార్పులు చేయించి, లేని విషయాలను జోడించి అంగన్వాడి కేంద్రం స్థాయినే తగ్గించేశారు.

పుట్టపర్తి మేజర్ న్యూస్



### ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అహుడా చైర్మన్ టీసీ వరుణ్

**అహుడ సంస్థ అభివృద్ధి పై సుదీర్ఘ చర్చ..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా అభివృద్ధికి తలమానికంగా నిలిచే అహుడా సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం తరపున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అహుడా చైర్మన్ టిసి వరుణ్ కు భరోసా ఇచ్చారు. శుక్రవారం అనంతపురంలోని మంత్రి పయ్యావుల కేశవ్ ను ఆయన స్వగృహంలో అహుడా చైర్మన్ టీసీ వరుణ్ పర్యాయతపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా టీసీ వరుణ్ నియమితులు కావడం పట్ల మంత్రి పయ్యావుల కేశవ్ హర్షం వ్యక్తం చేస్తూ.. శుభాకాంక్షలు తెలిపారు. అన్ని విధాల తన సహాయ సహకారాలు ఉంటాయని.. ఆల్ ది బెస్ట్ చెబుతూ అభినందించారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, పలువురు పాల్గొన్నారు.



### పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

**ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేతో కలిసి ముఖ్యమంత్రి పర్యటనా స్థలాలను పరిశీలించిన ఆర్థికమంత్రి**

04

## అనంతపై మండిపడిన జేసి

గత ప్రభుత్వ హయాంలో అంతా దోపిడీనే!



నేడు నీతులు మాట్లాడడం సబబు కాదు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో గత ప్రభుత్వ హయాంలో కంపోస్ట్ యాడ్ శుద్ధి చేసే పని కోసం రూ.26 కోట్లకు నీ బినామీ పేరుతో తెచ్చుకున్నావని మండిపడ్డారు.

మిగతా 2లో

3 లక్షల 34 వేల టన్నుల చెత్త శుద్ధి చేయాలని అందులో ఉండగా నువ్వు మాత్రం సగం కూడా పూర్తి కాకుండానే ఎం బుక్ చేయించుకొని తొమ్మిది కోట్ల రూపాయల బిల్లు తీసుకున్నావని అన్నారు. ఈ అంశానికి సంబంధించి నీ మేయర్ నీ కార్పొరేటర్లు మాట్లాడింది నిజం కాదా? అంటూ ప్రశ్నించారు.

అనంతపురం, మేజర్ న్యూస్



## అధిక రుసుం వసూలు చేయకండి

### మీ సేవ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్ శ్రీధరమూర్తి



పామిడి, మేజర్ న్యూస్ : మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు దారుల నుంచి అధిక రుసుం వసూళ్లు చేయకూడ దని తహసీల్దార్ శ్రీధరమూర్తి పేర్కొన్నారు. పట్టణంలోని పలు మీ సేవ కేంద్రాలను శుక్రవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీ సేవ కేంద్రంలోని దరఖాస్తుదారులతో ఆయన మాట్లాడారు. అవసరమైనంత రుసుంను మాత్రమే చెల్లించాలని సూచించారు. అధికంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని రుసుము పట్టికను వినియోగదారులకు కనపడేలా బోర్డులు ఏర్పాటు చేసుకోవాలన్నారు ఎవరైనా అధికరుసుం వసూళ్లు చేస్తే మీ సేవ లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. దరఖాస్తుదారుల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో భాగ్యమ్మ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ముగిసిన ఐదు రోజుల సదస్సు..

### సర్టిఫికెట్లు అందజేసిన ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం సెమినార్ హాలులో ఐదు రోజులపాటు నిర్వహించిన ప్రొఫిసినల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం ' ఈవి డిజైన్ అండ్ అప్లికేషన్స్, ఏరో స్పేస్ సిస్టం అనే ప్రోగ్రాం ఈ శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఇలాంటి ట్రైనింగ్ ప్రోగ్రాములు అధ్యాపకులకు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రతి పరిశోధక విద్యార్థి ఒక కంపెనీ స్థాపించాలనే ఉద్దేశ్యంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అంశాలను ప్రస్తావించారు. విజన్ 2047, స్కిల్ డెవలప్ మెంట్ వివరించారు. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాలు ప్రాధాన్యత పెరిగి, రాబోయే కాలంలో కుడా ఎలక్ట్రిక్ వాహనాల ప్రాధాన్యత మరింత పెరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహన రంగంలో కొత్త కొత్త మార్పులు వస్తున్నాయని, విద్యార్థులు ఎలక్ట్రిక్ వాహనాల పైన పరిశోధనలు చేయాలనీ, ప్రస్తుత పరిస్తితులలో ఎలక్ట్రిక్ విద్యార్థులు ఉద్యోగాలు పొందే విధంగా ప్రయత్నం చేయాలనీ తెలిపారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధనలు చేసి కొత్త ప్రాజెక్టులను తయారు చేయాలనీ కోరారు. అనంతరం ఈ సదస్సులో పాల్గొన్న అధ్యాపకులకు ఉపకులపతి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా డాక్టర్ ఎం. రామ శేఖర రెడ్డి, కోఆర్డినేటర్ గా ఆచార్య పి. సుజాత, కో కోఆర్డినేటర్లుగా డాక్టర్ పి.భరత్‌కుమార్, కే.నాగభూషణం వ్యవహరించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ప్రోగ్రాం కన్వీనర్, హెచ్‌ఓడి డాక్టర్ ఎం. రామ శేఖర రెడ్డి, కోఆర్డినేటర్ ఆచార్య పి. సుజాత, ఆచార్య ఎన్. విశాలి, ఆచార్య కిరణ్మయి, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ జె. శ్రీనివాసులు, డాక్టర్ యస్. శ్రీధర్, మాజీ ఆచార్యులు వి. శంకర్, భోధన, భోధనేతర సిబ్బంది, విద్యార్థులు, వివిధ కళాశాలల నుంచి వచ్చిన అధ్యాపకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడి పూజకు హాజరైన ఎమ్మెల్యే సోదరులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణము నందు పాతగుంతకల్లు రావిమాను కట్టా దగ్గర బండారు శివ స్వామి వారి స్వగృహము నందు అయ్యప్ప స్వామీ పడి పూజ శుక్రవారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బండారు శివ స్వామి ఆహ్వానం మేరకు గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ స్వామి ముఖ్య అతిథులు గా విచ్చేసి అయ్యప్ప స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మరియు శివ, భవాని, ఆంజనేయ, అయ్యప్ప స్వాములు అందరూ పాల్గొన్నడం జరిగింది.

### ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో

## సమర్థవంతంగా బందోబస్తు విధులు చేపట్టండి

▸▸ మొదటి పేజీ తరువాయి

రూపొందించిన కార్యాచ రణ బందోబస్తు ప్రణాళికను ప్రొజెక్టర్ పై ప్రదర్శించి సెక్టార్ల వారీగా బాధ్యతలు అప్పగించారు. ఇందులో భాగంగా... హెలిప్యాడ్, ఫించన్లు పంపిణీ చేస్తున్న లబ్ధిదారుల ఇళ్లు, నేమకల్లు ఆంజనేయస్వామి వారి దేవస్థానం (స్వామి వారి దర్శనం), బహిరంగ సభ వరకు పోలీసులు నిర్వహించాల్సిన విధుల గురించి పూసగుచ్చినట్లు వివరించారు. రోప్ పార్టీలు, రూట్ బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్, క్లియరెన్స్ , పార్కింగ్ ప్రాంతాలు, చెక్ పోస్టులు, తదితర సెక్టార్ల అధికారులకు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో వివరించారు. ఈసమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లాల అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఆర్ల శ్రీనివాసులు, ఇలియజ్ బాషా ( ఏ.ఆర్), పలువురు డీఎస్పీలు, పలువురు సి.ఐ లు, ఎస్ .ఐ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం బందోబస్తులో భాగంగా డ్రోన్లతో నిఘా



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించే ప్రాంతాలలో ముందస్తు భద్రతలో భాగంగా డ్రోన్లతో నిఘా పెట్టారు. సుశిక్షితులైన సిబ్బందిచే డ్రోన్స్ ఆపరేట్ చేయిస్తున్నారు. ఈసందర్భంగా ఆపరేటింగ్ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆపరేట్ చేసి కొన్ని మెళకువలు చూయించారు. శుక్రవారం నేమకల్లులో డ్రోన్లను ఎగురవేసి సీఎం పర్యటన ప్రదేశాలు, పరిస్థితులను సమీక్షించారు.

### బొమ్మనహాళ్ మండలం నేమకల్లులో

## సీఎం పర్యటించే ప్రాంతాల్లో కాన్వాయ్ రిహార్సల్



బొమ్మనహాళ్ మండలం నేమకల్లు పర్యటనకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బందోబస్తు నేపథ్యంలో ఈరోజు కాన్వాయ్ రీహార్సల్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ పర్యవేక్షణలో కేటాయించిన ప్రదేశాలలో పోలీసు సిబ్బంది, అధికారులు ఉంటూ బందోబస్తు నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలు, ఆయా మార్గాల గుండా కాన్వాయ్ కొనసాగింది. హెలిప్యాడ్ వద్ద వి.వి.ఐ.పి దిగింది మొదలు తిరిగి బయలుదేరేంత వరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఎలా బందోబస్తు, విధులు నిర్వర్తించాలో ... భద్రత ఎలా చేపట్టాలో ...కాన్వాయ్ ఎలా సాగాలో రీహార్సల్ చేశారు. జిల్లా ఎస్పీతో పాటు పలువురు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సి.ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎంఆర్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.1,45,318 ల చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మె ల్యే కాలవ శ్రీనివాసులు శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని డి.కొండాపురం గ్రామానికి చెందిన బాధితుడు వెంకటేశులు యాదవ్ కు పట్టణంలోని తన నివాసంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరుపేదలకు అన్ని విధాల అండగా ఉం టుందని తెలిపారు. సీఎంఆర్ ద్వారా మంజూరైన ఈ సొమ్మును సద్వినియో గం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతు, కొండాపురం మాజీ సర్పంచ్ రామ్మూర్తి పాల్గొన్నారు.

## వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే



గుత్తి, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గంలో ప్రభుత్వ అసుపత్రి అభివృద్ధికి ఆధిక ప్రాధాన్యతకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ అసుపత్రి లో అసుపత్రి అభివృద్ధి సలహ మండల సభ్యుల కమిటీ సమావేశం నిర్వహించారు. గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, సోదరుడు గుమ్మనూరు నారాయణ అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యులు నియమకాలు జరిగాయి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుత్తి ప్రభుత్వ అసుపత్రి లో మౌళిక సదుపాయాలు ఎర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా సిబ్బంది కొరత ఎదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకోని వస్తే వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎల్లప్ప, డా కృష్ణ, గోపాల్ రెడ్డి, అసుపత్రి సిబ్బంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అనంతపై మండిపడిన జేసి

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ కాంట్రాక్టర్ ఆసుపత్రిలో పారిశుద్ధ్యం లేకపోయినా నెల నెలా,మీ ఇంటికి ఆ కాంట్రాక్టర్ రూ.5,40,000 తెచ్చి ఇచ్చిన సంగతి నిజం కాదా అంటూ ప్రశ్నించారు. మీ ప్రభుత్వంలో ప్రభుత్వం మద్యం దుకాణాలే ఉన్నాయి వీటిని ఏర్పాటు చేయడానికి గాను తక్కువ అద్దెకే రూములను తీసుకొని వాటిలో మద్యం దుకాణాలు పెట్టించి ఒక్కొక్క రూముకు 80 వేల నుంచి లక్ష రూపాయలు ప్రభుత్వంతో వసూలు చేసింది నిజం కాదా ఈ రకంగా కార్యకర్తల నోటిలో మట్టి కొట్టలేదా నువ్వు అంటూ ప్రశ్నించారు. అనంతపురం పట్టణంలో నేషనల్ హైవే అర్బన్ లింక్ రోడ్డు పట్టణంలోని టవర్ క్లాక్ మీదుగా వెళ్తే నీ పర్సంటేజ్‌లకు కక్కుర్తి పడి దానిని నాశనం చేసింది నిజం కాదా అంటూ తీవ్రంగా హెచ్చరించారు. ఈ అంశంలో కమిషన్ రూపంలో రూ.30 కోట్ల సొమ్ము చేసుకుంది నువ్వు కాదా అంటూ ప్రశ్నించారు. అనంతపురంలో గుత్తి రోడ్డుకు రూ.58 కోట్ల తో టెండర్ పిలిస్తే కాంట్రాక్టర్ దగ్గర ఆరు కోట్ల రూపాయలు కమిషన్ తీసుకున్నారని మండిపడ్డారు. అనంతపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి అధికారులు ప్రతిరోజు రూ. 5లక్షలు తెచ్చి ఇచ్చింది వాస్తవం కాదా ప్రజల సొమ్మును నువ్వు దోచుకొని ప్రజల మీద భారం మోపింది నిజం కాదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మీ ఇంటి దగ్గర ఆర్యవైశ్యులకు సంబంధించిన స్థలాన్ని సర్వే చేయడానికి అధికారులు పోతే నీ గన్మెన్లు నీ అనుచరులు బెదిరించి అడ్డుకున్నది నిజం కాదా...?

ఆర్యవైశ్యులను 30 సెంట్లు స్థలం నీకు రాసి ఇవ్వాలని బెదిరించింది నిజం కదా ఇదే విషయం ఈ టీవీ న్యూస్ నందు ప్రసారమైన మాట నీకు తెలియదా అంటూ సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు మీ ఇంటి గేటు పెట్టుకోవడం నిజం కాదా...?

ప్రభుత్వ భూములను నీ కుటుంబ సభ్యుల పేర్ల మీద పట్టాలు పొంది అన్లైన్లో ఎక్కించుకోవడం వ్యవహారాన్ని నడిపింది నువ్వు కాదా అంటూ ప్రశ్నించారు. నవంబర్ 25వ తేదీన ఆంధ్రజ్యోతి పత్రికలో "వలపుల వలలు" అనే శీర్షిక అనుచరుల నిర్వాకం గురించి కథనాలు ప్రచురితం అయిన సంగతి వాస్తవం కాదా.. మీ అనుచరులే వాలంటీర్ గా పనిచేస్తున్న యువతని భయపెట్టి ఏకంగా పెళ్లి చెడగొట్టింది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. నీ అనుచరులు బ్రోకర్లను పెట్టుకొని డబ్బు సంపాదించడం భూ అక్రమాలు అమ్మాయిల వేధింపులు ప్రతి పనిలో పర్సంటేజీలు తీసుకున్న కారణంగానే నువ్వు 23 వేల ఓట్లతో ఓడిపోయావు అన్నారు. మీ వైయస్సార్ ప్రభుత్వంలో ఉన్న అప్పటి ఎమ్మెల్యేలు విచ్చలవిడిగా అక్రమ ఇసుగా దోపిడీ చేసి వేలకోట్లు మింగినప్పుడు ఆరోజు నీ నోరు ఏమైందని ప్రశ్నించారు. ఇసుక దోపిడీ తాడిపత్రిలో జరిగితే నేను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మరియు హైకోర్టుకు వెళ్లి పోరాడింది నేనే అని తెలిపారు. హైకోర్టు ఆర్డర్ అందించిన ఈ అక్రమ ఇసుక రవాణా నివారించలేదన్నారు. నువ్వు ఇప్పుడు పెద్ద సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్న వెంకట్రామిరెడ్డి అంటూ హెచ్చరించారు. తాడిపత్రి నియోజకవర్గం ముచ్చుకోట వద్ద మా గని పక్కనే మీ గని ఉంది మాకు తెలియకుండా అక్రమంగా మా గదిలోకి టన్నెల్ ద్వారా చొరబడి వేల టన్నుల మెటీరియల్ దొంగిలించి నువ్వు అమ్ముకున్నది వాస్తవం కాదా? అంటూ హెచ్చరించారు. నీకు జిల్లా అధ్యక్ష పదవి కోతికి కొబ్బరి చిప్ప ఇచ్చినట్లుగా ఉందన్నారు. ఎవరు వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్ష పదవి తీసుకోవడానికి రాకపోవడంతో నీకు అందించారని నువ్వు ఏదో పీకుతావు పొడుస్తావని కాదన్నారు. నువ్వు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలకే ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్నావ్ అంటే మా నాయకుడు చంద్రబాబు నాయుడు దయవలనే మీరు ఈరోజు ఇలా ప్రెస్ మీట్ లు పెడుతున్నారు. నేనైతే మాత్రం చంద్రబాబు అంతా మంచోడిని అయితే కాదు నాలో కసి కోపం అభివృద్ధి మూడు ఉన్నాయి. కానీ మా చంద్రబాబు నాయుడు కేవలం అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తున్నారన్నారు. మరొక్క మారు ప్రెస్ మీట్ పెట్టి వాగితే నీ ఇంటికి వచ్చి బడిత పూజ చేస్తానని హెచ్చరించారు. నువ్వు దిక్కున చోట చెప్పుకో మరొక్క మారు మాకు చంద్రబాబు మీద కానీ ఎమ్మెల్యేల మీద మాట్లాడితే నాలుక కోస్తా అని హెచ్చరించారు.

# ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు

పెయ్యిదూడలు మాత్రమే ఇవ్వగలిగే లింగనిర్ధారిత వీర్యము వినియోగం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శుక్రవారం బాలావెంకటాపురం గ్రామం నందు ఉచిత గర్భ కోశ చికిత్సా శిబిరం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, కృషి విజ్ఞాన కేంద్రం వారి ఉచిత మందుల సరఫరాతో ఏర్పాటు చేయడమైనది. 90% కచ్చితత్వంతో పేయి దూడల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో(సెక్స్ సార్టెడ్ షెమెన్) కృత్రిమ గర్భధారణ చేయు పథకం ప్రాచుర్యనిమిత్తం, ఆ పథకానికి మంచి పశువుల ఎన్నికకు, రైతుల అవగాహన కొరకు, గ్రామంలో అన్ని పశువులను పరీక్షించుట కొరకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరము ఏర్పాటు చేయడమైనది. మొత్తంగా పేయిదూడలను పొందే ఈ లింగనిర్ధారిత వీర్యం సూదులను ప్రభుత్వం వారు సరఫరా చేస్తున్నారని తెలిపారు. అందులో విదేశీ జాతులనే కాక స్వదేశీ జాతులైన గిర్, సాహివాల్, తార్పర్కార్ వంటి కావలసిన బ్రీడ్ లను ఎంపిక చేసుకొనే అవకాశం ఉండడం, పుట్టేది పేయిదూడ కనుక ఈనునప్పుడు ఆవుకు కష్టం లేకుండా ఈనడం, పుట్టే పేయిదూడ చూడి నిలిస్తే 20% అధిక పాలనిచే శక్తి కలిగి ఉండడం అనునవి ప్రత్యేక లాభదాయకమైన అంశమలని డి.ఎల్.డి.ఏ., అనంతపురం జిల్లా కార్యనిర్వహణాధికారి అయిన డాక్టర్ టి.వి.సుధకర్ తెలిపారు. కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా పశుగణాబి వృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఈ లింగ నిర్ధారిత వీర్యము అత్యధిక ప్రాచుర్యం పొందుతుందని, గ్రామములో అత్యధిక పాడి కొరకు పేయిదూడలు మాత్రమే పొందే ఆధునిక సాంకేతిక విప్లవముగా ఈ పథకం మారగలదని ఆశాభావం వ్యక్తపరిచారు. గర్భకోశ వ్యాధులతో ఉన్నవాటిని, ఎద లక్షణాల పశువులను, చూసి పశువులను చూపించి తగు జాగ్రత్తలు, నివారణోపాయాలు సూచిస్తూ, డాక్టర్ టి.వి.సుధాకర్ హాజరయిన రైతులకు, ఎహెచ్ఎ లకు, పశువైద్యులకు ప్రత్యేక శిక్షణ, మెలుకువలు తెలియచేసారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు అశ్వతనారాయణ, డాక్టర్ టివి సుధాకర్, జిల్లా పశుగణాభి, వృద్ధి సంస్థ అనంతపురం వారు, డా శ్రీనివాస గుప్తా సార్ సహాయ సంచాలకులు, డాక్టర్ పి. మంజునాథ్ పశువైద్యులు, పాల్వాయి కళ్యాణదుర్గం కెవికె శాస్త్రవేత్త హరిణి, ఎహెస్ఎ, జిఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం స్థాయిని

# దిగజార్చిన స్వార్థం !!

▸▸ మొదటి పేజీ తరువాయి

అంగన్వాడీ కేంద్రాన్ని శ్రీసత్యసాయి జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న పుట్టపర్తి రూరల్ మండలం పరిధిలో నూతనంగా కేంద్రాన్ని ఏర్పాటు చేయించుకున్నారు. పెద్దమంతూరు గ్రామంలో కొనసాగుతున్న కేంద్రం యొక్క స్థాయిని పిల్లలు లేరనే కారణం చూపుతూ మినీ కేంద్రంగా మార్చేశారు, పుట్టపర్తి రూరల్ మండలంలో ఓ కేంద్రాన్ని సంబంధిత అధికారుల ద్వారా ఏర్పాటు చేయించుకున్న ఘనత కూడా ఆ వ్యక్తి స్వార్థనికే దక్కింది. ఐదు సంవత్సరాల క్రితం పెద్దమంతూరు అంగన్వాడీ టీచర్ ఓబులమ్మ మృతి చెందగా, ఆస్థానంలో ఇప్పటివరకు అంగన్వాడీ టీచర్ నియామకం చేపట్టలేదు. తమ గ్రామానికి నూతన అంగన్వాడీ టీచర్ ను నియమించాలని, గ్రామంలో ఉన్న కేంద్రం స్థాయిని తగ్గించడం పై ఆ గ్రామస్తులు అధికారుల వద్ద ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ, ఐసీడీఎస్ లోని ఆ అధికారులకు అవసరమైన ఆ వ్యక్తి కోసం అధికారులు నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేయించ దంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఇదిలా ఉండగా పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రం 3లో పనిచేస్తున్న టీచర్ను నిబంధనలకు విరుద్ధంగా నూతన కేంద్రానికి బదిలీ చేశారనే విమర్శలు వెలువడుతున్నాయి. ఒక కేంద్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ ను మరో ప్రాంతానికి బదిలీ చేయాలంటే నిబంధనలను అనుసరించాల్సిన అధికారులు, వారికోసం నిబంధనలను సైతం పక్కనపెట్టి ఏకపక్షంగా బదిలీ చేసినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఒక గ్రామంలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ను మరో ప్రాంతానికి బదిలీ చేయాలంటే ఆ అంగన్వాడి టీచర్ భర్త గెజిటెడ్ ర్యాంకు గల అధికారి అయి ఉండాలి లేదా కుటుంబంలో వికలాంగత్వం కలిగిన పిల్లలైనా ఉండాలి లేదా సంబంధిత టీచర్ కుటుంబం ఫ్యాక్షన్కు సంబంధించిన వివాదాల్లో ఉంటే బదిలీ చేయవచ్చునని అధికారుల ద్వారా విశ్వసనీయంగా తెలిసింది. అయితే ఈ కారణాలు ఏమీ లేకుండానే వెంగళమ్మ చెరువులో పనిచేస్తున్న ఓ టీచర్ను అధికారులు నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రానికి బదిలీ చేసి, తమవారికి అవసరమైన స్థానం కల్పించారనే విమర్శలు వెలువడుతున్నాయి. ఇదిలా ఉండగా వెంగళమ్మ చెరువులో పనిచేస్తున్న టీచర్ను పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని కొత్త కేంద్రానికి బదిలీ చేసిన అధికారులు, వెంగళమ్మ చెరువు కేంద్రానికి ఇప్పటివరకు నూతన టీచర్ను నియమించకపోవడం గమనార్హం. ఈ విషయంపై పెనుకొండ సిడిపిఓ శాంతమ్మను "మేజర్ న్యూస్" వివరణ కోరగా రొద్దం మండలంలోని పెద్దమంతూరు గ్రామం నుంచి చాలా కుటుంబాలు వలసలు వెళ్లాయని, అక్కడి అంగన్వాడి సెంటర్కు పిల్లల రాక తగ్గిపోయిందని, దాంతో ఇక్కడున్న కేంద్రాన్ని పుట్టపర్తి రూరల్ పరిధికి తరలించడం జరిగిందన్నారు. ఇక్కడ మినీ అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ఎంఎం హళ్లి ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

- మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని ఎంఎం హళ్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి గౌస్ మహమ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటిగా పాఠశాల సందర్శన చేసి ఉపాధ్యాయులు విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలనీ తెలియజేశారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకమైన కార్యచరణ రూపొందించుకొని వారిపై శ్రద్ధ చూపించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యాశాఖ వినూత్న కార్యక్రమాలు టీచింగ్ అట్ రైట్ లెవెల్, టీచ్ టూల్ వంటి కార్యక్రమాలతో విద్యార్థులలో బోధనపై ఆసక్తి కల్పించవచ్చని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ప్రకారం భోజనం విద్యార్థినీ విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందచేయాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు మహమ్మద్ గౌస్, నరసింహులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు



**గుత్తి, మేజర్ న్యూస్ :** మాణిక్య రంగనాథ స్వామి అలయ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మండలంలోని తొండపాడు గ్రామంలో అర్యవైశ్య పంక్షన్ హాల్లో మాణిక్య రంగనాథ స్వామి అలయ కమిటీ అద్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని తొండపాడులో వెలిసిన బొలికొండ రంగనాథ స్వామి, మాణిక్య రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని శ్రీ మాణిక్య రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ధర్మకర్త మాకం శ్రీకాంత్, అధ్యక్షులు జివి.రామన్, కార్యదర్శి అశ్వర్థ రంగయ్య అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో శుక్రవారం సాయంత్రం రంగనాథ స్వామి ఆలయంలో శ్రీ మాణిక్య రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం నిర్వహించారు. అంతేకాకుండా భక్తుల సౌకర్యార్థం ఆలయం చుట్టూ రూ.36లక్షలతో షెడ్డు, స్నానపు గదులు, మరుగుదొడ్లను నిర్మించామన్నారు. రూ.1.90 కోట్ల వ్యయంతో కొండపై ఉన్న రంగనాథ స్వామి పుట్టుశిల వరకు సిసి రహదారి, మెటికలు, ప్రహరీ నిర్మించామన్నారు. సత్రం ఆధునీకరణ, పెద్ద రేకుల షెడ్డు ఏర్పాటు చేశామన్నారు. కొండపైకి తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. ప్రతి ఏటా స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ప్రసాదం, సమారాధన, ఆలయంలో పుష్పాల అలంకరణ చేస్తున్నామన్నారు. ఆలయానికి వచ్చే ఆదాయానికి తమకు సంబంధం లేదని చెప్పారు. కార్యక్రమంలో శ్రీ మాణిక్య రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కన్స్ట్రక్షన్ కార్యదర్శి రామరంగయ్య, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే దీక్ష చేయాలి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** విలువలతో కూడిన విద్య రావాలంటే.. విద్యార్థి దశ నుంచి చదువుపట్ల ఏకాగ్రతతో దీక్ష చేయాలని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్. డాక్టర్. ఎస్. నిర్మలమురళి తెలిపారు. ప్రీ మెట్రిక్ మైనార్టీ బాలికల వసతి గృహం, జీసెస్ నగర్, అనంతపురం. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఒక చక్కటి అవగాహన సదస్సును ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు ప్రయత్న లోపం లేకుండా కృషి చేస్తే ఫలితాలు వస్తాయన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు, ఆరోగ్య నిమిత్తం టాబ్లెట్లను(మాత్రలు) ఉచితంగా అందించారు. కార్యక్రమంలో వసతి గృహ హెచ్ డబ్ల్యు ఓ జకీయ బేగం, విద్యార్థినిలు, వసతి గృహం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అలయ అభివృద్ధి పనులకు భూమిపూజ



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని కరిడికొండ పంచాయతీ లోని బాచుపల్లి గ్రామసమీపంలో గల బాట సుంకలమ్మ అలయ అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శుక్రవారం భూమి చేశారు. బాచుపల్లి గ్రామ పెద్దలు అద్వర్యం లోబాట సుంకలమ్మ అలయం వద్ద అతిధి విశ్రాంతి భవన నిర్మాణానికి చేపట్టిన భూమి పూజకు ముఖ్య అతిథిలుగా విచ్చేసిన గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, సోదరుడు గుమ్మనూరు నారాయణ కు బాచుపల్లి గ్రామ ప్రజలు టిడిపి నాయకులు శాలవాలు కప్పి పూలమాలలతో ఘన అర్చకులు పలికారు.అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా సుంకలమ్మ అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం అతిధి విశ్రాంతి భవన నిర్మాణానికి టెంకాయి కొట్టి భూమి పూజ చేశారు. అలయ అభివృద్ధి కి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్ధివలి, మాజీ సర్పంచ్ వెంకటరాముడు, మాజీ యంపిటిసి నరశింహూలు, డీలర్ రంగస్వామి, రఘు, రంగస్వామి, తిమ్మప్ప, మద్దిలేటి, రమేష్, పల్లా, సాంబశివ యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మంచి కోరే నాయకుడు : మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రజల మంచి కోరే నాయకుడు మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి అని ఆయన ఎల్లవేళలా క్షేమంగా ఉండాలని వైసిపి నాయకులు కోరారు. వెంకట్రామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులో ఉన్నటువంటి ఆయనను కసాపురానికి చెందిన వైసీపీ నాయకులు శుక్రవారం వెళ్లి కలిసి ఆయనకు శాలవాలతో సన్మానించి పూలదండలు వేసి తన అభిమానాన్ని చాటుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులకు, ప్రజలకు వైసిపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడద్దని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బెస్త మనోహర్ ఎక్స్ సర్పంచ్ తిక్కస్వామి, బసీదు, బెస్త రాము, రామాంజినాయులు, గోవిందు, శివ తదితరులు పాల్గోన్నారు.

## వాటర్ షెడ్లను పరిశీలించిన డైరెక్టర్ షణ్ముఖ కుమార్

స్థానిక రైతులతో ముఖాముఖి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖ వాటర్ షెడ్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ కుమార్ వాటర్ షెడ్ పి ఎం కె ఎస్ వై 2.0 కళ్యాణ్ దుర్గం మండలం గోల్ల వాటర్ షెడ్, రాప్తాడు మండలం హంపపురం వాటర్ షెడ్, సింగనమల మండలం వెస్టు నరసాపురం వాటర్ షెడ్ ల ను పరిశీలించారు. రైతుల అవగాహన సదస్సు కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి నిర్వహించి, రైతులకు కావలసిన పనుల గురించి వారితో చర్చించారు. ఎన్ ఆర్ ఎం పనులు రాతికట్టలు, గేభియాన్,మెషిన్ ఫాం పండ్లు,చెక్ డ్యాం, అమృత్ సరోవర్ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా వాటర్ షెడ్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎపిడీ కృష్ణ చైతన్య, పిఓ లు శ్రీవిద్య, పెద్ద ఈశ్వరయ్య, వాటరషెడ్ సిబ్బంది వాటరషెడ్ కమిటీ చైర్మన్ ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హనుమద్ వ్రతం పూజలకు వెండి వస్తువులు అందజేత



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామానికి చెందిన జి.రమాదేవి హనుమద్ వ్రతము పూజలకు గాను 002-165-000 గ్రాముల వెండి వస్తువులు అనగా వెండి ప్లేటు ఒకటి, వెండి శటారి ఒకటి, తీర్థం వెండి గిన్నెలు రెండు, పంచ పాత్రలు చిన్నవి అయిదు, వెండి ఉద్దరినిలు రెండు, వెరసి అన్నింటిని ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఓంకారం వెంకటేశ్వరుడు, ఆలయ పర్యవేక్షకులు పి. వెంకటేశులు వారికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు శ్రీ స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు.



## ఎన్టీఆర్ స్మార్ట్ షిప్ వెంచర్లను తనిఖీ చేసిన అహుడా చైర్మన్ టీసీ వరుణ్

**కార్యాలయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన..**

**పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అహుడ చైర్మన్ టీసీ వరుణ్ క్షేత్రస్థాయి పర్యటనలకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం అహుడా కార్యాలయ అధికారులతో కలిసి అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని పలు వెంచర్లను తనిఖీ చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండలం కొనుతూరు గ్రామంలో ఎన్టీఆర్ టౌన్షిప్ 120 ఎకరాలలో వేసిన వెంచర్ ను ఆయన పరిశీలించారు. అదేవిధంగా రాప్తాడు కందుకూరు గ్రామం ఎన్టీఆర్ స్మార్ట్ షిప్ వెంచర్ను పరిశీలించారు. అధికారులతో వెంచర్ మ్యాప్ తెప్పించుకొని ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా నియమ నిబంధనలకు లోబడి వెంచర్ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా అహుడ చైర్మన్ టిసి వరుణ్ మాట్లాడుతూ... పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో పేదల పడ్డ ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిలాష మేరకు పేదలకు ఇంటి స్థలాలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్.టి.ఆర్ టౌన్షిప్ లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు.

## జల్లిపల్లి ఎరికిల రమేష్ కు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**కూడేరు మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామానికి చెందిన ఎరికిల రమేష్ కి శుక్రవారం సీఎంఆర్ఎఫ్ 1,43,502 రూపాయలు చెక్కును రాష్ట్ర వాణిజ్య పన్నుల ఆర్థిక శాఖ మంత్రి చేతుల మీదుగా రైతుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రకుమార్, రామన్న, మేకల నాగరాజు, సిరప్ప నాగరాజు, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు**



సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్ , సమావేశంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కోసం జిల్లాకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, పొరపాట్లు దొర్లకుండా సమర్థవంతంగా బందోబస్తు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి పర్యటిస్తున్న బొమ్మనహాళ్ మండలం నేమకల్లులో శుక్రవారం ఆయన పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి జిల్లాకు విచ్చేసింది మొదలు తిరిగి వెళ్లేంతవరకు ఆయా విభాగాల్లో చేపట్టాల్సిన బందోబస్తు గురించి ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించి సెక్టార్ల వారిగా బాధ్యతలు అప్పగించారు. రోప్ పార్టీలు, రూట్ బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్, పార్కింగ్ , క్లియరెన్స్, చెక్ పోస్టులు తదితర అంశాలపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాల అదనపు ఎస్పీలు డీవీ రమణ మూర్తి, ఆర్ల శ్రీనివాసులు, ఇలియాజ్ భాషతో పాటు పలువురు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- ఎమ్మెల్యేతో కలిసి ముఖ్యమంత్రి పర్యటనా స్థలాలను పరిశీలించిన ఆర్థికమంత్రి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , శింగనమల ఎమ్మెల్యే. బండారు శ్రావణి , కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలంలో పర్యటిస్తున్న సందర్భంగా నేమకల్లు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో కలిసి ఆయన హెలిప్యాడ్, ఆంజనేయ స్వామి ఆలయం మరియు పింఛన్ అందజేసే పింఛన్ దారుల ఇళ్లను ఆయన పరిశీలించారు. ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ భావితరాల బంగారు భవిష్యత్తుకై ఓ విజన్తో ముందుకు వెళుతున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సామాజిక భద్రతా పింఛన్లు రూ. 4వేలను పంపిణీ చేయడానికి నేడు(శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా గ్రామ స్థాయిలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రులు వస్తే వందల సంఖ్యల బస్సుల్లో డ్వాక్రా సంఘాల మహిళలను వేలల్లో తరలించే వారన్నారు. నేడు అలా కాకుండా గ్రామంలోని చావడి లేదా రచ్చకట్టల వద్ద సాదాసీదాగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ఉద్దేశ్యం గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను ముఖ్యమంత్రి నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అయితే ముఖ్యమంత్రిని చూడాలని పరిసర గ్రామాల వారు, ఇతర ప్రాంతాల వారు వస్తుంటే రావద్దని చెప్పడానికి కూడా ఇబ్బందిగా ఉందన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన స్థానిక నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కడప రీజనల్ చేర్మెన్ పూల నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు, మండల కన్వీనర్ బలరాం రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమ్మరి మల్లికార్జున, ముల్లంగి నారాయణ స్వామి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.





## దేవాంగ సంక్షేమ సంఘం రద్దుకు ఏకగ్రీవ తీర్మానం

**నూతన కార్యవర్గం ఏర్పాటుకు డిసెంబర్ 4న అభిప్రాయ సేకరణ**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంగా కొత్తగా ప్రకటించిన దేవాంగ సంక్షేమ సంఘం ఏర్పాటును ఏకగ్రీవంగా, అందరి సమక్షంలో వ్యతిరేకిస్తున్నామని, దేవాంగ సంక్షేమ సంఘాన్ని గోప్యంగా ఎంపిక చేయడం అనాలోచితం నిర్ణయమని, నూతన కార్యవర్గాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు కొత్త కమిటీ అధ్యక్షులు మిడతల విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి కొమ్మసాని బాలచంద్ర, ప్రతినిధులు ఎంసీ నాగభూషణ, నున్నా రంగనాయకులు తెలిపారు. ఉరవకొండ శివారు జాతీయ రహదారి వద్ద ఉన్న శ్రీరామలింగ చౌడేశ్వరి కళ్యాణ మండపం వేదికగా నూతన కమిటీ అధ్యక్షులు మిడతల విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి కొమ్మసాని బాలచంద్ర, ప్రతినిధులు ఎంసీ నాగభూషణం, నున్నా రంగనాయకులు దేవాంగ కులస్తులతో కలిసి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ అనంతపురం కో-ఆపరేటివ్ సొసైటీ జిల్లా రిజిస్టర్ కార్యాలయం ద్వారా ఏర్పడిన దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని తిరస్కరిస్తూ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నట్లు ప్రకటించారు. కులస్తులకు ఎలాంటి సమాచారం తెలుపకుండా, గోప్యతగా కార్యవర్గాన్ని ఎంపిక చేయడం తొందరపాటు నిర్ణయంగా భావిస్తున్నట్లు తెలిపారు. సింహభాగం దేవాంగ కులస్తులు వ్యతిరేకిస్తున్న కొత్తగా ప్రకటించిన దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఈ క్షణమే అందరి సమక్షంలో రద్దు చేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 4వ తేదీన యావన్మంది దేవాంగ కులస్తుల నుంచి అభిప్రాయాన్ని సేకరించి తదుపరి దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణ చేపడతామని దేవాంగ ప్రతినిధులు వెల్లడించారు. డిసెంబర్ 4వ తేదీ దేవాంగ కులస్తులు ప్రతి ఒక్కరు సమావేశానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాంగ కులస్తులు నిమ్మల ప్రసాదు, కటికం మల్లేసి, దోనపర్తి ప్రతాప్, రెడ్డి నాగరాజు, చెంగల నాగరాజు, అంపా పతిని మధు, చిట్టా రఘు, ధనుంజయ, లక్కా రామాంజనేయులు, ఉట్టి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భాజపా సభ్యత్వ నమోదులో... దగ్గుపాటి సౌభాగ్య దూకుడు

**భాజాపా బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదుకు కృషి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిని ఆదర్శంగా తీసుకొని, భాజపా బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదుకు తన వంతు కృషి చేస్తున్నట్లు స్థానిక భాజాపా నాయకురాలు దగ్గుపాటి సౌభాగ్య తెలిపారు. శుక్రవారం దగ్గుపాటి సౌభాగ్య విలేకరులతో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి ఆదేశాల మేరకు 2024 సెప్టెంబర్ 2 నుంచి పార్టీ సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. నియోజకవర్గంతో పాటు అనంతపురం జిల్లా కేంద్రంగా పెద్ద ఎత్తున బిజెపి పార్టీ కుటుంబంలోకి సభ్యులను చేర్చడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగతంగా తాను ఇప్పటికే వెయ్యి మందిని పార్టీలోకి ఆహ్వానించి వారికి సభ్యత్వం కల్పించినట్లు వెల్లడించారు. పార్టీ ఆదేశాల మేరకు పరోక్షంగా మరో 25 మంది మహిళల చేత 1500 మందికి భాజపా సభ్యత్వం ఇప్పించినట్లు చెప్పారు. మూడు నెలల పాటు నిర్విరామంగా పార్టీ సభ్యత్వ నమోదులో పాల్గొని 2500 మంది సభ్యులను భాజపాలోకి చేర్పించినట్లు పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న భారతీయ జనతా పార్టీలో సభ్యురాలుగా ఉన్నందుకు గర్వంగా ఉందని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. భాజాపా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ, ప్రజాకర్షణ పథకాలను అన్ని వర్గాల ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళుతున్నట్లు తెలిపారు. భాజపా బలోపేతమే లక్ష్యంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో విస్తృతంగా పర్యటించి సభ్యత్వ సేకరణకు తన వంతు చేసినట్లు తెలిపారు. భాజపా జిల్లా అధ్యక్షురాలుగా దగ్గుబాటి సౌభాగ్య కు అన్ని రకాల అర్హతలు ఉన్నాయని, పార్టీ పగ్గాలు జిల్లాలో ఈమెకు అప్పగిస్తే భాజపా మరింత బలీయమైన శక్తిగా ఎదుగుతుందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దగ్గుపాటి శ్రీరామ్ పాల్గోన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాస శివరాత్రి పూజలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం చెరువుగట్టు దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రదోషకాలంలో పుట్ట మనతో చేసిన శివలింగాలకు వివిధ అభిషేకాలు చేసి భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలవేసిన వందలాది మంది అయ్యప్పలు వారి వారి గోత్ర నామాలతో పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదం వినియోగించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వినయ్ స్వామి, స్వాములు తిమ్మప్ప, చిక్కన్న, నాగప్ప, ఆలయ అధ్యక్షులు నాగభూషణం, ప్రకాష్, మాల వేసిన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి నాయి బ్రాహ్మణ డైరెక్టర్ కృతజ్ఞతలు



శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ని మర్యాద పూర్వకంగా కలిసినట్లు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎం. ఆదినారాయణ తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ తనకు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి రావడానికి సహకరించిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, డీలర్లు సత్యనారాయణ, మసూద్ వలి, నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు వెంకటప్ప, తాడిమర్రి సురేంద్ర, చితంబరప్ప, సోమనపల్లి ప్రసాద్, కడియాల ఆనంద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమును పరిశీలించిన డీఎంహెచ్ఓ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఈ సందర్భంగా రెండు మండలాల వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారిణి ఈ భ్రమరాంబికా దేవి ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం డి. హీరేహాళ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసి వైద్యాధికారి గుణపాటి శ్రవణ్ కుమార్ తో కలిసి పీహెచ్సీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. డి. హీరేహాళ్ మండలంకు సమీపంలో ఉన్న బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామానికి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని డి. హీరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా వైద్యాధికారిణి ఆసుపత్రికి చేరుకొని స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించి అత్యవసరంగా వైద్య సేవలు అందించెందుకు అవసరమైన మందులు తదితర సరంజామా ఉందా లేదా అన్న అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెందారు.

## మైనారిటి విద్యార్థులకు ఉచిత డిఎస్సీ శిక్షణ

**- శిక్షణ ఇవ్వడానికి జిల్లాలోని ప్రైవేట్ సంస్థలు, అభ్యర్థుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం**

**- జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రామసుబ్బారెడ్డి**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో ఉచిత డిఎస్సీ శిక్షణ కోసం అనంతపురము, సత్యసాయి జిల్లాల మైనారిటి విద్యార్థులకు ఉచిత డిఎస్సీ శిక్షణ అందించనున్నట్లు జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి) జి.రామసుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ముస్లింలు,క్రైస్తవులు(బీసీ-సీ),సిక్కులు, బౌద్దులు,పార్సిలు కులాలకు చెందిన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి జిల్లాలోని అర్హులైన ప్రైవేట్ శిక్షణ సంస్థలు,అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏడి తెలిపారు. జిల్లాలోని ప్రఖ్యాత ప్రైవేట్ సంస్థలతో ఎంప్యానెల్ చేయడం ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు ఏడి వెల్లడించారు. జిల్లాలోని ఆసక్తి గల సంస్థలు, అభ్యర్థులు వెబ్‌సైట్ డబ్ల్యూ.డబ్లూ.డబ్ల్యూ. ఏపీసీఈడిఎండబ్ల్యూడి. ఓఆర్‌జి. పోర్టల్ లేదా విజయవాడలోని భవానీపురం, స్వాతి థియేటర్ ఎదురుగా ఉన్న మైనారిటిల విద్యా అభివృద్ధి కేంద్రంలో డిసెంబర్ 12 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏడి రామసుబ్బారెడ్డి తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెం. 0866-297057 లేదా ఈ-మెయిల్ ఐడి :సీఈడిఎంఏపీ2017ఏ జీమెయిల్.కాంకు సంప్రదించాలని ఆయన తెలిపారు. జిల్లాలోని మైనారిటిలు సద్వినియోగం చేసుకోవాలని ఏడి తెలిపారు.

## పంట నీరు ప్రణాళికపై రైతులకు అవగాహన సదస్సు..

తలుపుల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గొల్లపల్లి తండా గ్రామ పంచాయతీ లో ఏపులపల్లి గ్రామంలో శుక్రవారం సిఎస్ఏ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కె. ఆదినారాయణ ఆధ్వర్యంలో వాటర్ ఎక్స్పర్ట్ డాక్టర్ ఉమామహేశ్వర రావు పంట నీరు ప్రణాళిక అనే కార్యక్రమం గ్రామ రైతులు సమక్షంలో పంట నీరు కార్యక్రమం పై రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఎన్ ఎఫ్ సి శ్యామల ప్రకృతి వ్యవసాయం గురించి గ్రామ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు ఏపులపల్లి సి ఆర్ పి పుష్ప , మునేసులు కె.వి రమణ, కే.లక్ష్మీదేవి, సుజిత శారద,అనూష , ఇతర సీఆర్పీలు, గ్రామ రైతులు ,ప్రజలు పాల్గొన్నారు.



# ఎస్ఆర్ఐటి విద్యార్థుల ఉద్యోగ జాతర

**- టిసిఎస్ కంపెనీలో 138 మందికి ఉద్యోగాలు**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని రోటరీపురంలో ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ( అటానమస్) ఇంజనీరింగ్ కళాశాలలోని 2025 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ కు చెందిన 138 మంది విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టీసీఎస్ లో ఉద్యోగ అవకాశాలు పొందినట్లు కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు.138 మందిలో ఇద్దరికి ప్రైమ్ ఆఫర్ తో ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.9 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు వచ్చాయి. డిజిటల్ ఆఫర్ తో 21 మందికి సంవత్సరానికి రూ.7 లక్షల ప్యాకేజ్ తో, నింజా ఆఫర్ తో 115 మందికి సంవత్సరానికి రూ. 3 లక్షల ప్యాకేజ్ తో ఉద్యోగ అవకాశాలు వచ్చినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాశాలలో ఎక్కువ శాతం ఉద్యోగ అవకాశాలు పొందడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం అందించిన ఫీజు రీయంబర్స్మెంట్ ద్వారా చదువుకొని ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఎక్కువమంది ఉన్నార న్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలి అంటే చదువే మార్గమన్నారు. ఉద్యోగాలు సాధించిన వారిని మరి కొంతమంది విద్యార్థులు ఆదర్శం గా తీసుకోవాలన్నారు. పేదరికానికి చదువు అడ్డు కాదని కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రముఖ గ్లోబల్ ఐటి సేవల కంపెనీలలో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లో తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేసింది. విద్యార్థులు మాట్లాడుతూ.. తమకు ఉద్యోగం సాధించడానికి కృషి చేసిన ఎస్ఆర్ఐటి యాజమాన్యానికి మరియు బోధకులకు ధన్యవా దాలు తెలిపారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చిన తమకు కళాశాల యాజమాన్యం చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకొని ఉన్నత స్థాయికి తీసుకొచ్చినందుకు రుణపడి ఉంటామని తెలిపారు.

## అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి : మంత్రి సవితమ్మ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పేట చేస్తున్నామని అన్ని రంగాలలో మహిళలు రాణించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. సొంతూరులో ఉండి యువత ఆదాయం ఆర్జించేలా ఎంఎస్ఎంఈలు, బీసీ కార్పొరేషన్ల ద్వారా యూనిట్లు ఏర్పాటు చేయనున్నామని, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే బృహత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవితమ్మ వెల్లడించారు. పెనుకొండ నియోజక వర్గ వ్యాప్తంగా రూ.72 కోట్లతో ఓహెచ్ఆర్ తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేయనున్నామన్నారు. మండలం రాంపురం పంచాయతీ కొండపల్లి గ్రామంలో రూ.30లక్షలతో నిర్మించడానికి తలపెట్టిన ఓహెచ్ఆర్ తాగునీటి ట్యాంకుకు శుక్రవారం భూమి పూజలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. రాంపురంలో ఓఆర్ హెచ్ తాగునీటి ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, కొండపల్లి గ్రామంలో తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా రూ.72 కోట్లతో 147 ఓఆర్ హెచ్ తాగునీటి ట్యాంకులు నిర్మించనున్నట్లు తెలిపారు. నియోజక వర్గ వ్యాప్తంగా గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐటీఐ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఐటీఐలో విద్యాభ్యాసం తరవాత నియోజక వర్గానిక చెందిన యువత కియాలో ఉద్యోగాలు పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరాపురం గ్రామంలో జన సురక్ష కార్యక్రమం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల పరిధిలోని వీరాపురం గ్రామ ప్రజలకు కెనరా బ్యాంక్ మేనేజర్ షేక్ సాజిద్, ఫీల్డ్ ఆఫీసర్ మహేష్, ఆర్‌బిఐ సీఎఫ్‌యల్ కౌన్సిలర్ బి.హరికృష్ణ బ్యాంకు బీసీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజలకు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన సంవత్సరానికి ప్రీమియం రూ.20లు 18 నుండి 70వయసు గలవారు నమోదు చేసుకుంటే రెండు లక్షల రూపాయల వరకు ప్రమాదవశాత్తు మరణించిన ఎడల బీమా పొందవచ్చు అన్నారు. అలాగే ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయ్యి అంగవైకల్యం కలిగి ఉంటే లక్షల రూపాయల వరకు భీమ పొందవచ్చు అన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన సంవత్సరానికి ప్రీమియం 436 రూపాయలు చెల్లిస్తే సాధారణ మరణం బీమా రెండు లక్షల రూపాయల వరకు పొందవచ్చు అని, 18 నుండి 50 లోపల గల వయసు వారు నమోదు చేసుకోవచ్చు. అలాగే బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ స్కీమ్స్ ను సద్వినియోగం చేసుకోవాలని పొదుపు సంఘాలు సక్రమంగా నడుపుకోవాలని మహిళా సంఘ సభ్యులకు సూచించడం జరిగినది.

## తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం -1, అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం తహసిల్దార్ రవికుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండల రెవెన్యూ అధికారి రవికుమార్ సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ సేవలు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని చిన్నారులకు అందిస్తున్న భోజన తీరును పరిశీలించారు. సచివాలయంలో అందుబాటులో లేని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి, పలు సమస్య లపై సచివాలయం కు విచ్చేసిన ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని వారి సమస్యలకు కృషి చేయాలని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు వరకు సిబ్బంది అందుబాటులో ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం లబ్ధి దారులు అందిస్తున్న సేవలను ప్రజలకు వివరించి జనన ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం తగదని, ఆధార్ సేవలకై ఎక్కువ మొత్తంలో రుసుము తీసుకున్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని, విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే వారిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**- మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్** వివిధ కారణాలతో ఇబ్బందులకు గురైన ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వమే అండగా ఉంటుందని బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని క్యాంపు కార్యాలయం నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 6మంది లబ్ధిదారులుకు పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ ఈ సందర్భంగా 1)అంగల ప్రసాద్ 258,617 2)రామస్వామి 93,010, 3)వి సురేష్ 133,062 4)ఉప్పర గంగాధర్ 30,785 5)రామక్క 30,000 6)బెస్త బాబు 142,290 లా మొత్తం 6,87,744లి లక్షల రూపాయలు విలువైన చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయ్యిన చెక్కులను అందచేసినా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మకు లబ్ధిదారులు అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్, త్రివేంద్రం, బుల్లెట్ అశ్వర్థప్ప, మాజీ జెడ్పిటిసి వెంకటరాముడు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, గోపాల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఈవీఎం గోడౌన్ తనిఖీ

**-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందుఉన్న ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరిచే గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శుక్రవారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. %జుఎవీ% గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగింది. జిల్లా కలెక్టర్ వెంట ధర్మవరం ఆర్డీవో మహేష్, ధర్మవరం ఇన్చార్జి ఎమ్మార్వో సురేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎంఆర్ ఖయ్యూం, బీఎస్పీ పార్టీ ప్రతినిధి టిడిపి పార్టీ ప్రతినిధి, బిజెపి పార్టీ ప్రతినిధి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు
# పౌష్టికాహారం తీసుకోవాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్** బిడ్డలకు పునర్జన్మ ఇచ్చే ప్రతి తల్లి గర్భవతిగా మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని నేసే కుల సంఘ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్య శాలలో గర్భిణీ స్త్రీలకు వైద్యులు ఓంకార్ ఆధ్వర్యంలో తొగట వీరక్షత్రియ దేవాంగం పద్మశాలి యువజన విభాగం అన్న దానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు సిసి హరి మాట్లాడుతూ సృష్టికి మూల కారణం అమ్మ, భూమి మీదకు ఏ ప్రాణి వచ్చిన అది అమ్మ వలనేని, అందుకే ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. చాలా మంది నిరుపేద గర్భిణీ స్త్రీలు తమకు, తమ కడుపులోని బిడ్డకు పౌష్టికాహారం అందించలేక పోతున్నారని అలాంటి వారికి ప్రభుత్వ వైద్యశాలలో పలు పరీక్షలకు వచ్చే గర్భిణీ స్త్రీలకు తమకు తోచిన సహాయం అందించాలని సృష్టికి మూలమైన అమ్మను కాపాడుకోవాలనే లక్ష్యంతో ఈ అన్నదానం కార్యక్రమానికి నాంది పలికామని ఇక మీదట కూడా ప్రతి నెల తొగట వీర, దేవాంగం, పద్మశాలిల ఆధ్వర్యంలో అమ్మకు అన్నదానం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసిహరి, ఎగువింటి రామాంజి, అమర్నాథ్, ఎర్రజోడు జయరాములు, పల్లా నరసింహులు, గట్టు మహేంద్ర, రంగన గోపాల్, పామిశెట్టి ఈశ్వర్, రంగన గంగాధర్, రంగన దామోదర్, బండారు అంజి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురజాడ వర్ధంతి



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో తెలుగుకవి ప్రముఖ రచయుత గురజాడ అప్పారావు వర్ధంతిని శుక్రవారం ఘనం గా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐద్వాజిల్లా కార్యదర్శి నాగమణి, కళాశాల ప్రిన్సిపల్ సురేశ్బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గురజాడ అప్పారావు తమ రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, గురుజాడ ప్రజలందరికి అర్థమయ్యేలా వాడుకభాషలో కన్యాశుల్కం పూర్ణమ్మ, దిద్దుబాటు ఇలా అనేక రచనలు చేశారు. కొన్ని సం వత్సరాలు క్రితమే దేశం అంటేమట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని తన రచనల ద్వారా రాసిన వ్యక్తి గురుజాడ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు దామోదర్, హరి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచిన యశోద విద్యార్థులు




**ధర్మవరం మేజర్ న్యూస్:** విశాఖపట్నంలో గతనెల 25,26 తేదీలలో త్రొబాల్ అండర్-19 విభాగంలో ఎస్జీఎఫ్. టోర్నమెంట్లో జరిగిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచారని పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ పేర్కొన్నారు. తమ పాఠశాలలో 9వతరగతి చదువుతున్న కార్తీకానాయక్, వినీత్రెడ్డి, అశ్విన్,వెంకటేశులు, దాత్రిరెడ్డి, సాయిశ్వేత, 8వతరగతి తన్మయిలు త్రోబాల్ పోటీల్లో ప్రతిభ కనబరచి బాలికలు మొదటిస్థానం, బాలురు మూడవస్థానంలో నిలిచారన్నారు. వీరిని శుక్రవారంపాఠశాలలో డైరెక్టర్తోపాటు ప్రిన్సిపల్ అనుప, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం అభినందించారు.

# దివ్యాంగ విద్యార్థులకు మెడికల్ క్యాంప్

**- మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవ పురములో గల భవిత దివ్యాంగుల పాఠశాలలో ఈ నెల 30 తేదీ ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దివ్యాంగ విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి తెలిపారు. దివ్యాంగ విద్యార్థులలో చెవిటి, మూగ, అందులు, శారీరక వైకల్యము, బుద్ధి మాంద్యము, ఆటిజం తో పాటు వివిధ రకాల వైఖల్యం కలవారు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలకు విద్యార్థి ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురంలోని గత నెల 28వ తేదీన ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు జీవన్ జ్యోతి పాఠశాల అతికా అనే విద్యార్థి ఎంపికయ్యారని పాఠశాల హెడ్మిసెస్ సుజాత పేర్కొన్నారు. ఈ విద్యార్థి శనివారం, డిసెంబరు 1వ తేదీల్లో కర్నూల్ జిల్లాలోని నంద్యాల డీఎస్ఏ స్టేడియంలో జరిగే ష్ట్రస్థాయి అండర్-14 టేబుల్ టెన్నీస్ పోటీలలో పాల్గొంటుందన్నారు. ఈ విద్యార్థినిని శుక్రవారం పాఠశాలలో హెడ్మిసెస్‌త్ పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రమాదవశాత్తు వృద్ధుడి మృతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబుల నాయన పల్లి గ్రామానికి చెందిన బొమ్మక గారి పోతులయ్య (72) ప్రమాదవశాత్తు మృతి చెందాడని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు గత ఐదు సంవత్సరాల నుండి వయసు మీద పడటంతో కళ్ళు కూడా సరిగా కనపడకపోవడంతో మంచం మీదనే ఉంటున్నాడని తెలిపారు. మృతుని కుమారుడే స్వయంగా సఫరి చర్యలు చేస్తూ ఉండేవాడు. మృతుడు కాల కృత్యాలు కూడా తీర్చుకోలేని స్థితిలో ఉన్నాడని తెలిపారు. ఈ నెల 29వ తేదీ అర్ధరాత్రి సమయంలో మృతుడు పోతులయ్య తనకున్న అలవాటు ప్రకారం బీడీ తాగుతూ, అగ్గిపుల్లను ఆర్పకుండా పక్కకు వేయ డంతో, అది ప్రమాదవశాత్తు తాను పడుకున్న పరుపుకు అంటుకోవడం జరిగింది. అలాగే తను ఉండే కొట్టమంతా అగ్నికి ఆహుతి కావడం జరిగిందని తెలిపారు. కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలో మానవతా విలువలపై అవగాహన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో కళాశాలల ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలం ల అధ్యక్షతన బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం రాజయోగిని బ్రహ్మ కుమారి వీణ ముఖ్య అతిథిగా విచ్చేసి మానవీయ మరియు నైతిక విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమంలో వారు ప్రసంగిస్తూ విద్యార్థి దశ నందు ఏకాగ్రత క్రమశిక్షణ, సమయపాలన, ఆదర్శ భావాలు, నైతిక విలువలు, తల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల గౌరవాభిమానాలు పెంపొందించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవడానికి ప్రణాళికా బద్ధంగా విద్యను అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల ఓం శాంతి బ్రాహ్మకుమారి రజనీ సిస్టర్ గారు, బలరాం గుప్తా, శ్రీనివాసులు, బ్రహ్మ కుమారి సిస్టర్స్, కళాశాల అధ్యాపకులు ఆజాద్, కవిత, నంద గోపాల్, రామ్మోహన్ రెడ్డి, లక్ష్మి, అర్షియ, సుహాసిని మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి సుబ్బిరెడ్డి పరిశీలించారు. కంటి చూపు లోపం ఉన్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆప్తాల్మిక్ ఆఫీసర్ గణేష్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ ఓ రిహానా,ఆశా కార్యకర్తలు సునీతా,నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ పిఆర్‌జెఇను నియమించండి

**ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలానికి రెగ్యులర్ పిఆర్ జేఈ నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండలానికి రెండు కోట్లతో సిమెంట్ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు మంజూరైయ్యాయి. మంజూరైన పలు అభివృద్ధి పనులు ప్రస్తుతం ప్రారంభమైయ్యాయి. పనుల పర్యవేక్షణ భాధ్యతలు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు ఇంచార్జీ జేఈ గా బాధ్యతలు అప్పజెప్పడం పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. రెగ్యులర్ జెఈ లేకపోవడం తో పనుల్లో నాణ్యత లోపించడం, అవినీతి అక్రమాలు జరిగే అవకాశం ఉన్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రెగ్యులర్ జెఈ నియామకం పై ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ ను వివరణ కోరగా జిల్లా సూపరిండెంట్ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు బాధ్యతలు అప్పగించినట్లు ఎంపీడీఓ వివరణ ఇచ్చారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు పనుల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించడం పై జిల్లా కలెక్టర్ స్పందించి రెగ్యులర్ జెఈని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నేడు పింఛన్ల పంపిణీ

తలుపుల, మేజర్ న్యూస్ : తలుపుల మండలం వ్యాప్తంగా ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు , ఇతర పింఛన్దారులకు డిసెంబర్ నెలలకు సంబంధించిన పింఛన్లు ఈనెల 30ని పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో రామా నాయక్ తెలిపారు. ఆయా గ్రామ సచివాలయ పరిధిలో పింఛన్దారులు శనివారం ఉదయం పింఛన్ పొందాలని సూచించారు. డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో వివరించారు.

## సిమెంటు రోడ్లు పరిశీలించిన ఎమ్మెల్యే



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని రామనపల్లి, కసాపురం గ్రామాలలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లను శుక్రవారం మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్. రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని కాలనీలలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీ పడరాదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, డాక్టర్ కృష్ణప్ప, వాసుదేవ్, రమేష్, మాజీ సర్పంచ్ రవికుమార్, సర్వేయర్ హనుమంతరాయప్ప, పూజారప్ప, ఆచార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చురుగ్గా తెదేపా సభ్యత్వ నమోదు




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వేమారెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం తెదేపా నాయకులు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ప్రయోజనాలు వివరిస్తూ నాయకులు టీడీపీ సభ్యత్వ నమోదును చురుగ్గా చేపట్టారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేస్తున్నట్లు నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, ఐ, ఎన్ టి యు సి నియోజకవర్గ కార్యదర్శి నిజాం, వెంకట రంగారెడ్డి, బాబా ఫక్రుద్దీన్, రామాంజనేయులు, ఎల్లప్ప, సుధాకర, లక్ష్మీనారాయణ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, సాదిక్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ తిమ్మరాజులుకు ఎఎస్ఐగా పదోన్నతి



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తిమ్మరాజులు ఎఎస్ఐ గా పదోన్నతి పొందారు.పదోన్నతి పొందిన తిమ్మరాజులుకు శింగనమల సీఐ కౌలుట్లయ్య,ఎస్సై శరత్ చంద్ర, తోటి సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

### 'సూర్య' వార్తకు స్పందన

## ప్రధాన రహదారి పనులు చేపట్టిన ఆర్‌అండ్‌బీ అధికారులు

**అమడగూరు, మేజర్ న్యూస్** :అమడగూరు, ఓడిచెరువు మండలాల మీదుగా కదిరి పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారి గుండా ప్రయాణిం చాలంటే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఓ మడుగును తలపించేలా గుంతలు ఏర్పడడంతో అమడగూరు మండల వాసులు చుక్కలు చూస్తున్నారు. రహదారి గుండా వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. గత నెల నేటి దినపత్రిక సూర్యలో రహదారి గుంతలు పూడ్చండి సార్.. అంటూ ప్రత్యేక కథనం ప్రచురించడంతో శుక్రవారం ఆర్ అండ్ బి అధికారులు ఎట్టికేలకు అమడగూరు మండల కేంద్రానికి సమీపంలోని గాజులపల్లి శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం సమీపం లో ఓ మడుగులా ఏర్పడిన గుంతలను ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రహదారి గుండా మడుగుల ఏర్పడిన గుంతలను పూడ్చి తారు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులు, వాహనదారులు, ద్విచక్ర వాహన దారులు, ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు, వాహనదారులు మాట్లాడుతూ గతం లో ఈ రహదారి గుండా ప్రయాణిం చాలంటే ఓ మడుగలా గుంతలు ఉండడంతో తరచూ ప్రమాదాలు జరిగేవని దాంతో అరచేతిలో ప్రాణాలు చేత పట్టుకుని ప్రయాణించేవారన్నారు. సూర్య దినపత్రిక మా కష్టాలను గుర్తించి ఆర్ అండ్ బి అధికారులకు, జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేసినందుకు ఇందుకు స్పందించి రహ దారులు మరమ్మతులు చేపట్టిన ఆర్ అండ్ బి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మెరుగైన వైద్య సేవలు అందించాలి..

### – జిల్లా నోడల్ అధికారి వీరమ్మ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా నోడల్ అధికారి వీరమ్మ తెలియ జేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా నోడల్ అధికారిని వీరమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపి అధికారులు హాజరు నమోదు పట్టికను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పలు ఆరోగ్య సమస్యల పట్ల వైద్యశాలకు విచ్చేసి ప్రజలతో మర్యాద పూర్వకంగా మెలిగి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, సిబ్బంది అందుబాటులో ఉండి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైద్యశాలలో సేవలు అందుబాటులో ఉంచాలని మందుల పంపిణీ, రోగులు వివరాలను ఆరా తీశారు. రక్త పరీక్షలు నిర్వహిస్తున్న విధానం, రోగ నిరోధక టీకాలు, కాన్పుల వార్డు లను పరిశీలించి, వ్యాధి నిరోధక టీకాలు నిల్వచేయు ఫ్రిజ్ లను ఆరోగ్య కేంద్ర పరిసరాలను పరిశీలించారు. మెరుగైన సేవలు కొరకు కృషి చేయాలని సిబ్బంది అందుబాటులో ఉండి పరిశుభ్రత పాటించాలని తెలిపారు. మండల వైద్యాధికారిని కల్పనా రెడ్డి, సిహెచ్ వో రామచం ద్రారెడ్డి, సూపర్వైజర్ సుధాకర్, ఫార్మసిస్ట్ చెన్నయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శంకర్, ఏఎన్ఎం మంజుల, శోభా, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, ఎఫ్ ఎన్ ఓ శ్రావణి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏ అందించాలి

### – ఎన్‌టిఏ గౌరవాధ్యక్షుడు మురళీధర్ రావు

తనకల్లు, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ సమస్యలతో పాటు ఉపాధ్యాయులకు అందించిన డిఏ వెంటనే విడుదల చేయాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మురళీధర్ రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక ఎం ఆర్ సి కార్యాలయం నందు శుక్రవారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మురళీధర్ రావు మాట్లాడుతూ 117 జీవో ను వెంటనే ఉపసంహరించుకోవడం తోపాటు డి ఏ నందించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు లలిత మ్మ, కళ్యాణి, కొక్కంటి ప్రధానోపాధ్యాయుడు సబానుల్లా, ఉపాధ్యాయులు మురళీధర్ రావు,శివ శంకర, రామ చంద్ర, ప్రకాష్, మారుతి స్వామి, వెంకటరమణ, అలీ నాగరాజు, రామ్మోహన్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మహాలక్ష్మి దేవి ఆలయ 15వ వార్షికోత్సవం



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి లో వెలసిన శ్రీ మహాలక్ష్మి ఆలయంలో కార్తీక శుక్రవారం అమ్మ వారికి మహిళలు హారతులను మోసుకెళ్లి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి అభిషేకం, గంగా పూజ, నవగ్రహ పూజ, కలసస్థాపన,పంచామృత అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## చేతన్ హత్యను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే



రొళ్ల మేజర్ న్యూస్: ఆమిదాల గొంది గ్రామంలో చేతన్ అనే ఎనిమిదవ తరగతి చదువు తున్న బాలుడిని కిడ్నాప్ చేసి అటవీ ప్రాంతంలో హత్య చేసిన సంఘటన చాలా బాధాకర మంటూ ఇలాంటి దుర్మార్గపు సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెస్ రాజు తెలియజేశారు అంతేకాకుండా బాలుడి హత్య కేసును 12 గంటల్లో చేదించిన జిల్లా,ఎస్పీ డిఎస్పి,సిఐలు, మరియు పోలీస్ యంత్రాంగానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంపీపీ, ఎంపీటీసీల సమస్యలపై వినతి



నల్లచెరువు, మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ఎంపీపీలు. ఎంపీటీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం విజయవాడలో జరిగిన ఎంపీపీల సమా వేశంలో రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షుడు హనుమంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంపీపీ రమణారెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ చైతన్యకు వినతి పత్రం అందజేశారు. ప్రజా ప్రతినిధులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయ నకు వివరించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుండి శుభవార్త వింటారని కమిషనర్ తెలిపారు అన్నారు. అనంతరం కమిషనర్ కు దుశ్శాలవలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధం

## – దాదాపు 500 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు – జిల్లా ఎస్పీ జగదీష్

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** అంతపురం జిల్లా బొమ్మనల్ మండలం నెమకల్లు పింఛన్ల పంపిణీ, కార్యక్రమంలో పాల్గొనడానికి ముఖ్యమంత్రివర్యులు తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు శనివారం వస్తున్న నేపథ్యంలో పోలీస్ పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ జగదీష్ పి మీడియాకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో 500 మంది పోలీసు బందోబస్తును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు పోలీసులు బందోబస్తు



నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహిస్తున్నారు. సీఎం చంద్రబాబు వస్తుండడంతో అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. సీఎం చంద్రబాబు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు బొమ్మనహాల్ మండలం నేమాకల్లు పరిధిలోని హెలిపాడ్ ఏర్పాటు చేశారు . అక్కడ పింఛన్ కార్యక్రమంలో గ్రామంలో పాల్గొంటారు. అనంతరం గ్రామంలో నిర్వహించే గ్రామ సభకు హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ దుర్గం డిఎస్పి రవిబాబు, రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా డా.జే.ఎల్.మురళీధర్ పుట్టిన రోజు వేడుకలు..

## – శుభాకాంక్షలు తెలిపిన అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె .ఎల్ .మురళీధర్ పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదటగా తెలుగుదేశం పార్టీ అభిమానులు స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న వినాయకుని గుడి వద్ద 108 టెంకాయలు కొట్టారు. అనంతరం పాతూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బ్యాంక్ ప్రధాన కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు మహిళలు వివిధ ప్రజా సంఘాల నాయకులు ,స్వచ్ఛంద సంస్థల సభ్యులు ,అధికార అనధికార పార్టీ నాయకులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు బ్యాంకు ప్రాంగణం లో ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం చేశారు. సాయంత్రం నగరంలోని పొట్టి శ్రీరాములు హై స్కూల్



లో విద్యార్థులకు విద్యా సామాగ్రిని మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి తెలుగుదేశం నాయకులు ఆదినారాయణ ,గంగారాం, కూచి హరి, సద్దల చెన్నప్ప, లచ్చి,అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ జే .వెంకటాద్రి ,సుంకర రమేష్, కృష్ణ కుమార్ ,బి.రమణయ్య, జె.రామాంజనేయులు ఎం. చంద్రశేఖర్, రోళ్లా భాస్కర్ , సి. భాస్కర్, బ్యాంకు సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.బి.కె శ్రీధర్, మధుసూదన్ గౌడ్, అనిల్ నాయుడు, సునీల్ రాయల్, అంకే గంగాద్రి, అక్కులు యాదవ్, శైలు తదితరులు పాల్గొన్నారు.

# గణనీయంగా పెరిగిన లేపాక్షి ఆలయ హుండీ ఆదాయం..

లేపాక్షి, మేజర్ న్యూస్ :: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పర్యాటక కేంద్రం, శిల్పకళా నిధి లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్రాలయంలో శుక్రవారం ఉదయం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ హుండీ లెక్కింపులో ఆలయానికి 7,71 527 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమా దనందన్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నరసింహ సింగ్, ఆలయ కార్య నిర్వహణాధికారి నరసింహమూర్తి తెలిపారు. ఉదయం 11 గంటలకు హుండీ లెక్కింపు ప్రారంభమైంది. సాయంకాలం వరకు హుండీ లెక్కింపు కొనసాగింది.



ఆరు నెలలకు సంబం ధించి హుండీ ఆదా యం 7,71,527 రూపాయలు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి సర్పంచ్ ఆది నారాయణ, పి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, రమానందన్ మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

# బాలుడు చేతన్ కిడ్నాప్ విషాదాంతం..

## – నేడు కర్ణాటకలో హత్య – 15 గంటల్లో హత్యకేసును ను చేదించిన పోలీస్ అధికారులు

## – చేతనును హత్య చేసి, కర్ణాటకలో పడేసిన గుర్తుతెలియని దుండగులు – బాలుని మృతితో స్వగ్రామంలో విషాదచాయాలు

**మడకశిర, మేజర్ న్యూస్ :** పాపం పుణ్యం తెలియని13 ఏళ్లబాలుడు చేతన్ హత్య ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలచి వేసింది. నమ్మించి మోసం చేసి, బాలుడు చేతన్ ను దుండగులు ధ్విచక్ర వాహనం పై తీసుకెళ్లి హత్య చేసిన అమానుష ఘటన మండల పరిధిలోని దిగువ అచ్చంపల్లి గ్రామం లో చోటుచేసుకుంది. దిగువ అచ్చంపల్లి గ్రామా నికి చెందిన వెంకటస్వామి, పుష్పావతి ఒకేఒక్క కుమారుడు చేతన్ ఆమిదాల గొంది గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో. 8వ తరగతి చదువుతున్నాడు. రోజులాగానే గురువారం ఉదయాన్నే పాఠశాలకు బయలు దేరి వె ళ్లాడు. ఉదయం 11 గంటల సమయం లో చేతన్ బయటికి రాగానే ఆ బాలుడిని ను నమ్మబలికి న ఇద్దరు దుండగులు ధ్విచక్ర వాహనం పై తీసుకెళ్లారు. అనంతరం బాలుడు చేతన్ తాత, అమ్మమ్మ లు స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి మిస్సింగ్ కేసుగా పిర్యాదు చేశారు.అనంతరం రంగం లోకి దిగిన మడకశిర సీఐ రాగి రామయ్య తన పోలీస్ సిబ్బంది తో కలిసి అదే రోజు రాత్రి సమయంలో కేసును చేధించారు. కర్ణాటక రాష్ట్రం పావగడ ప్రాంతం లో దుండగులు ఆ బాలుడు కాళ్ళు, చేతులు కట్టేసి, నోట్లో గుడ్డ పెట్టి మరి దుండగులు రంపం బ్లేడు తో గొంతుకోసి హత్య చేశారని పోలీస్ అధికారులు



తెలిపారు.ఈ ఆమానుష ఘటనతో బాలుని స్వగ్రామం దిగువ అచ్చంపల్లి లో విషాద ఛాయలు అలుముకున్నాయి. అభం శుభం తెలియని బాలుని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించి బాలుడు చేతన్ ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, తాడిమర్రి

# తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**అగళి మేజర్ న్యూస్:** స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని మడకశిర శాసనసభ్యులు ఎం. ఎస్. రాజు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తహసిల్దార్ కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలంలోని ప్రధానమైన భూ సమస్యలను, తాసిల్దార్ సుబ్బారావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్టోర్ డీలర్లు తమకు మడకశిర ఎం.ఎల్. ఎస్. స్టాక్ పాయింట్ నుంచి బియ్యం సంచిలో తూకం4 ,5 కేజీల వరకు తక్కువగా వస్తున్నాయని దీంతో ప్రతి డీలర్ కు ప్రతినెల బఫర్ పెరిగిపోతున్నదని ప్రతి నెల మూడు బస్తాల వరకు బియ్యం భారం పడుతుండడంతో మేము ఎక్కడ కొనుగోలు చేసి ప్రజలకు ఇవ్వాలని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే స్టాక్ పాయింట్ నుంచి ఇకపై సక్రమంగా దించేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. బోయ కులస్తులు తమకు స్మశాన వాటికకు భూమి స్థలం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అగలి సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప అగళి మండలానికి అంబేద్కర్ భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను,మోడల్ స్కూల్ల ను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు తహసిల్దార్ సుబ్బారావు జెడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి మాజీ సర్పంచ్ శివకుమార్,మాజీ సింగల్ విండోఅధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పదహారేళ్ల క్రితం కొనుగోలు చేసిన స్థలాలపై దౌర్జన్యమా?

**- బాధితుల మొర**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పదహారు సంవత్సరాలు క్రితం కొనుగోళ్లు చేసిన ఇంటి స్థలాలను దౌర్జన్యంగా లాక్కునేందుకు మాపై దౌర్జన్యం చేస్తున్నారని ఇదెక్కడి న్యాయం అని బాధిత బాధితులు వాపోయారు. తాము పదహారేళ్ల క్రితం కొనుగోలు చేసి పక్క రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలాలపై కొందరు వ్యక్తులు వచ్చి దౌర్జన్యం చేస్తూనట్లు బాధితులు విలేకరులతో లబోదిబోమన్నారు. గోరంట్ల పట్టణ పరిధిలోని పులేరు రోడ్డులోని 517-4 సర్వే నెంబర్లోని 1.14ఎకరాల పట్టా భూమిలో తాము పదహారేళ్ల క్రితం కొనుగోలు చేసిన ఇంటి స్థలాలను కొందరు వ్యక్తులు వచ్చి ఈ స్థలం తమదే అంటూ రెండు రోజులుగా దౌర్జన్యానికి దిగుతున్నారని స్థలాలు కొనుగోలు చేసిన అశ్వర్థప్ప, జయలక్ష్మి, పి. లక్ష్మినరసప్ప, సికందర్ బాషా, నరశింహులు, రాము, మదార్ సాబ్, రఫీతో పాటు మరి కొందరు శుక్రవారం ఇంటి స్థలాల వద్ద విలేకరులతో వాపోయారు. వారు తెలిపిన వివరాలిలా మేరకు 2007 నుంచి 2011 వరకు నబీసాబ్ వద్ద నుంచి విడతలుగా ఎవరికి వారు వేర్వేరుగా ఇంటి స్థలాలు కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఈ స్థలంపై కొందరు నకిలీ పత్రాలు సృష్టించి ఈ ఏడాదే అక్టోబర్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వారు వివరించారు. నకిలీ పత్రాలతో పాటు సంబంధం లేని ఇక్కడే నివాసం ఉన్న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు హైదరాబాద్ లో ఉన్నట్లుగా చిరునామాతో ఇతరులకు అగ్రిమెంట్లు చేసి ఇచ్చారని చెప్పారు. అనంతరం అగ్రిమెంటు చేసుకున్న వ్యక్తి అగ్రిమెంటు చేసుకున్న వారు రిజిస్ట్రేషన్ చేయించడానికి రావడం లేదని కోర్టు ద్వారా ఈ ఏడాది అక్టోబర్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వెల్లడించారు. ఇది తెలిసిన వెంటనే తాము రిస్ట్రేషన్ చేసిన కోర్టులోనే వీరి వ్యవహారం, నకిలీ పత్రాల సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించిన, ఓ ఉపాధ్యాయుడి వ్యవహారమంతా ఆధారాలతో సహా కోర్టు దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. దీనిపై జిల్లా ఎస్పీ రత్నకు సైతం ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. అయితే కొనుగోలు చేసిన వ్యక్తి కాకుండా ఇతరులు వచ్చి తమ ఇంటి స్థలాలపై దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. స్థలాల గుర్తింపు కోసం పాతిన రాళ్లను జెసిబిలతో పెకలించి వేశారని చూపించారు. ఒకటిన్నర దశాబ్దం క్రితమే కొనుగోలు చేసిన స్థలాలపై ఇటీవల వచ్చి దౌర్జన్యం చేయడం ఎంతవరకు న్యాయమాని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా గోరంట్లలోని ప్రధాన ప్రతి పక్షం పార్టీ వైకాపా నేతల్లో రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికి వారు దూషించుకునేందుకు నిమగ్నమయ్యారని, గోరంట్లలో ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యలపై ప్రశ్నించే వారు లేకపోవడంతో ఎవరికి వారు ఇలా వ్యవహారాలు నడుపుతున్నారని, తమ తరపున మాట్లాడే నాథుడే కరవయ్యారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తాము మంత్రి సవితమ్మ ఎంపి బంగారం కి పార్థసారథి దృష్టికి తీసుకెలి న్యాయం చేయవలసినదిగా కోరుతూమని స్పష్టం చేశారు. దీంతో ఈ స్థలం వివాదాస్పదంగా మారింది.

# కియా పరిశ్రమను సందర్శించిన ఎంపీ పార్థ




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రధానమైన కియా పరిశ్రమను శుక్రవారం ఎంపీ బి కే పార్థసారథి తమ కుటుంబ సభ్యులతో సందర్శించారు. ఈ సందర్భంగా కియా ప్రతినిధుల ఆహ్వానం మేరకుకియా ఫ్లాంట్ ను సందర్శించిన హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి కుమారులు బి కే సాయి కళ్యాణ్, అల్లుడు శశిభూషణ్ పటేల్ కలిసి అక్కడ జరుగుతున్న పరిశ్రమపై క్షున్నంగా తెలుసుకొని ఈ ప్రాంత ప్రజలకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలియజేశారు. పిలవగానే తమ కంపెనీకి రావడంపై పట్ల కంపెనీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వివరించారు. ఏది ఏమైనా పలు రకాలుగా తమ సహాయ సహకారాలు అందిస్తామని తమ సూచించిన మేరకే ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు.

# కార్యకర్తలకు అండగా వైసిపి మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు తమ కూడా అన్ని రకాలుగా అండదండగా నిలుస్తామని రాష్ట్ర మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గీతానగర్ లో పర్యటించి వార్డు కార్యకర్తలు నాయకులు మండల పట్టణ నాయుకులతో కలిసి సమీక్ష సమావేశంను నిర్వహించిన గీతానగర్ వార్డు కమిటీని ఏర్పాటు చేసిన మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షురాలు నియోజకవర్గం ఇన్ చార్జ్ ఉషాశ్రీచరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు జిల్లా వ్యాప్తంగా నూతన గ్రామ/వార్డు స్థాయి కమీటీలు వేసి గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికల్లో మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకుని మళ్ళీ సీఎంగా మన మాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డినీ చేసుకుందాం అని తెలియజేశారు. సోమందేపల్లి గీతానగర్ వార్డు కమిటీ ఏకగ్రీవ ఎన్నిక అధ్యక్షులుగా గూడూరు రమేష్, ఉపాధ్యక్షులు దేవాంగం బండా శివప్రసాద్, బిసీ సెల్ విభాగం ఆంజనేయులు ( సాయిరాం), మైనారిటీ విభాగం కుళ్ళాయప్ప, యువజన విభాగం పి.మురళి, సోషల్ మీడియా విభాగం పి భాస్కర్, విధ్యార్థి విభాగం శ్రీనిధి, చేనేత విభాగం రఘునాధ రెడ్డి ఎన్నిక చేసినట్లు ప్రకటనలో తెలియజేశారు. తమపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు తమ బాధ్యతలకు న్యాయం చేస్తూ పార్టీ బలోబితానికి కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఎన్నికకు సహకరించిన సీనియర్ నాయకులకు కన్వీనర్ పట్టణ కన్వీనర్ అధ్యక్షులు తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ గజేంద్ర, జెడ్పిటిసి డిసి అశోక్, సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, వైస్ ఉపాధ్యక్షులు మంజునాథ్, మన్లే సర్పంచ్ ముద్దపుకుంట క్రిష్టప్ప, వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి, మాజీ డీలర్ రవీందర్ రెడ్డి గుడిపల్లి కళ్యాణ్, ఇమావళి, టౌన్ యూత్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, పోలేపల్లి హనుమంతు, ఆదినారాయణ రెడ్డి, మాగే చెరువు ఎంపీటీసీ నాగప్ప, ఈశ్వర్ రెడ్డి, ట్రాక్టర్ శ్రీరాములు, తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ గుండెపోటుతో మృతి



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మున్సిపాలిటీలో లైసెన్స్ సర్వేయర్ గా పనిచేస్తున్న బెస్త రాఘవ (30) గుండెపోటుతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. బెస్త రాఘవ స్నేహితులతో కలిసి విహారయాత్ర వెళ్లారు. గోవాలో పలు ప్రదేశాలను పర్యటించిన అనంతరం కర్ణాటకలోని గోకర్ణకు గురువారం చేరుకున్నారు. అక్కడ స్వామివారి దర్శనార్థం రూముకి వెళ్ళినట్లు స్నేహితులు తెలిపారు. గురువారం అర్ధరాత్రి మూర్ఛ రావడంతో హుటాహుటిన 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లారు మార్గమధ్యంలో గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే వైద్యులు నిర్ధారించారని స్నేహితులు పేర్కొన్నారు. కాగా బెస్త రాఘవ తండ్రి రవి పులివెందుల మున్సిపాలిటీలో రెవెన్యూ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్నారు. రాఘవకు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. రాఘవ మృతి చెందాడు అనే విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు పలువురిని కలిసి వేసింది.

## ఐ సి టి సి అరవింద్ కుమార్

# ఉద్యోగం నుంచి తొలగింపు

**-ఓ కేసులో నిందితుడిగా ఉండడం వల్లే**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఏపీ సాక్స్ లో ఐ సి టి సి ఉద్యోగిగా పనిచేస్తున్న ఎం అరవింద్ కుమార్ ను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేశారు. ఈ మేరకు డిఎల్ఎటిఓ అధికారి నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. బత్తలపల్లి మండలం వెంకటగారి పల్లికి చెందిన అరవిందు కుమార్ పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి ఉద్యోగిగా ఉంటూ డిప్యూటేషన్ పై ధర్మవరం ప్రభుత్వాసుపత్రిలో పనిచేసేవారు. ఈయన ప్రభుత్వాసుపత్రిలో ఉద్యోగి గా కంటే గత ప్రభుత్వంలో వైసిపి వీర విధేయుని గా చలామణి అయ్యేవారు. అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అండదండలతో తన సొంత గ్రామమైన వెంకటగారిపల్లెలో టిడిపి నాయకుల పై దురుసుగా ప్రవర్తించే పరిస్థితి ఉండేది. ఆ ప్రజా ప్రతినిధి అండతోనే టిడిపి నాయకుల పై చీటికిమాటికి తగాదాలు పెట్టుకుని ఇబ్బందులు గురి చేసే వాడిని కొందరు గ్రామస్తులు పేర్కొంటున్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చినప్పటికీ ఆ ఉద్యోగి లో మార్పు రాకపోగా తన అనుచరులతో కలిసి టిడిపి నాయకులపై దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితుడుగా ఉన్న అరవింద్ కుమార్ ను రిమాండ్ కు తరలించారు. అరవింద్ కుమార్ సెప్టెంబర్ 16న నిందితుడిగా జైలుకు వెళ్ళగా అక్టోబర్ 28న దాదాపు 43 రోజుల తర్వాత జైలు నుంచి బెయిల్ పై విడుదలయ్యారు. దీంతో ఆ శాఖ నిబంధనలు మేరకు అరవింద్ కుమార్ పై చర్యలు చేపట్టినట్లు డిఎల్ఎటిఓ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# అశ్వర్థమ్మ మృతికి వెంకటేశ్వరరావు ఘన నివాళులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని నార్సింపల్లి గ్రామానికి ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ (బెంగళూరు) లక్ష్మీనారాయణ మాతృమూర్తి అశ్వర్థమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తెదేపా సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# రోగులకు సేవ చేయుట దైవ సేవతో సమానం

**- కన్వీనర్ నామా ప్రసాద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రోగులకు సేవ చేయుట దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సహాయకులకు ఆసుపత్రి వైద్యులు, నర్సులు చేతుల మీదుగా 360 మంది రోగులకు, సహాయకులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సేవాదాత (విరాళాధాత) గా శ్రీ సత్య సాయి సేవా సమితి వారే నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. మానవసేవే మాధవసేవ అన్న పుట్టపర్తి బాబా వారి ఆదేశాను, ఆశీస్సులు ప్రకారం ఈ కార్యక్రమాన్ని కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తుండం మాకెంతో సంతృప్తి ఇస్తోందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఆసక్తి కలవారు సెల్ నెంబర్ 9966047044 గాని 9030444065కు గాని సంప్రదించవచ్చునని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, సహాయకులకు ,గర్భిణీ స్త్రీలకు ఇటువంటి సేవా కార్యక్రమం నిర్వహించడం గర్వించదగ్గ విషయమని, ఇది స్ఫూర్తిగా నిలుస్తోందని తెలిపారు. తదుపరి ఆసుపత్రి తరఫున శ్రీ సత్య సాయి సేవా సమితి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# రాయదుర్గం తాలూకాలో జనవరి 6న జరిగే ఏఐవైఎఫ్ నిర్మాణ మహాసభలను జయప్రదం చెయ్యాలి

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం , తాలూకా లో 2025 జనవరి 6న అనంతపురం జిల్లా నిర్మాణ మహాసభలు నిర్వహించడం జరుగుతుంది ఈ మహాసభలను ఉద్దేశించి హీరేహాళ్ మండలం మురడి గ్రామంలో నూతన మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది మండల అధ్యక్ష కార్యదర్శులుగా బాబు యోగేంద్ర 11 మంది కమిటీ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిలి అదేవిధంగా మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర అత్యంత కీలకమైనది యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావ జాలం లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను నైతిక విలువలను మానవ త్వాన్ని పెంపొందించడానికి అఖిల భారత యువజన సమైక్య నిరం తరం కృషి చేస్తున్నది. దేశం కోసం ప్రాణార్పణం చేసిన భగత్ సింగ్ రాజ్గురు సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ అల్లూరి సీతారామరాజు కన్నీగంటి హనుమంతురావ్ లాంటి అమరవీరుల వారసత్వాన్ని పుణికి గుచ్చుకొని 1934లో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్ర యువజన సమైక్య స్వాతంత్రోద్యమంలో యువతను సమీకరించి విరోచితమైన పోరాటం చేసింది దేశాన్ని పట్టిపీడిస్తున్న తెల్లదొరలను తరిమింది దేశ స్వతంత్ర అనంతరం నల్లదొరల దోపిడి నుంచి అడ్డుకునేందుకు 1959 మే 3న అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ గా ఆవిర్భవించింది. ఆదిభట్ల కైలాసం వెంకటపు సత్య చంద్ర రాజేశ్వరరావు కోరన్న మంగన్నల వంటి త్యాగదనుల స్ఫూర్తితో అలుపెరుగని పోరటాలు నేర్పింది ఒత్తిళ్లలోని ఎన్నో ఉద్యమ అటుపోట్లను ఎదుర్కొన్నది అవినీతి అరాచకం అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించింది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని నాది



నుండి నేటి వరకు యువజన హక్కుల సాధనకు సామాజిక వృద్ధికి పాటుపడుతూ ముందుకు సాగిపోతు న్నది ఏఐవైఎఫ్. ఈ నేపథ్యంలో 2025 జనవరి 6న రాయదుర్గంలో జరిగే ఏఐవైఎఫ్ నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో యువత మేలుకోవాలి చైతన్యం పొందాలి సంఘటితం కావాలి సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలపై కన్నెర చేయాలి ప్రగతిశీల ఉద్యమాల బాట పట్టాలి దేశ స్వాతంత్ర్యాన్ని సార్వభౌత్వాన్ని కాపాడుకుంటూ ప్రజాస్వామ్యం లౌకిక వ్యవస్థల పటిష్టత కోసం త్యాగదనుల ఆశయ సాధన కోసం పోరాడి సమగ్ర యువజన విధానానికై నడుం కట్టాలి దేశాన్ని దోచుకుతింటున్న కార్పొరేట్ల సంపద పుణం పంపిణీకి ఉద్యమించాలి. అంతరాలు లేని నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాలూకా అధ్యక్షులు కుమార్ నాయకులు జునైద్ అబూ నబి నవీన్ శివశంకర్ మంజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్టంలో అమలు కాని భారత రాజ్యాంగం

**– ఓట్లు వేసిన వారిని కూడా మోసం చేసిన ఘనత కూటమి నేతలది – నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం ఆమోదించి 75 ఏళ్ళు గడచిన నేపద్యం ఉన్నప్పటికీ రాష్టంలో మాత్రం భారత రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం విమర్శించారు.తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,,కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,కమల్ భూషణ్ లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్టంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజ్యాంగ ఉల్లంఘన అడుగడుగునా కనిపిస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి రాష్టంలోని అనేక పోలీస్ స్టేషన్ లకు తిప్పుతూ వేధింపులకు గురి చేస్తు రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పైనా,వారి కుటుంబీకులపై అశ్లీల పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రులు, నేతలు స్వయంగా పోలీస్ స్టేషన్ లలో రాష్ట్ర వ్యాప్తంగా పిర్యాదు చేసినా నేటికి చర్యలు తీసుకోకుండా రాజ్యాంగాన్ని అవహేళన చేసేలా వ్యవహరిస్తున్నా రన్నారు. అదే విధంగా కోవిడ్ విపత్తులో తమ కుటుంబాన్ని వీడి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించడంతో పాటు ఇంటింటికీ సంక్షేమం, అభిరుద్దిని గడప వద్దకే అందించిన 2.60 లక్షల మంది వాలేంటీర్లను అధికారంలోకి రాగానే రూ.10 వేలు ఇస్తామని,ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇస్తామని ,అర్హత ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాటలు చెప్పి వారితో ఎన్నికల్లో పని చేయించుకుని అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నా హామీలు అమలు చేయకుండా వారిని మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో కూటమికి ఓటు వేసిన వారికి కూడా ఏ ఒక్క సంక్షేమ పథకాలను అందించకుండా అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత సాధించారని విమర్శించారు. స్వాతంత్ర ఆవిర్భావం



నుండి పార్లమెంట్ తో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలలో పిఏసి పదవి ప్రతిపక్ష పార్టీకి సంఖ్యను చూడకుండా ఇస్తారని,గతంలో పార్లమెంట్ లో బీజేపీకి ఇద్దరు సభ్యులు ఉన్నా పిఏసి పదవి ఇచ్చారన్నారు.40 ఏళ్ల రాజకీయ అనుభవం,4 సార్లు ముఖ్యమంత్రి పదవి పలుసార్లు ప్రతిపక్ష నేత గా పనిచేసిన చంద్రబాబు నాయుడు అందుకు భిన్నంగా రాష్టంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పిఏసి సభ్యుల ఎంపికకు రాష్టంలో కూటమి ప్రభుత్వం ఓటింగ్ నిర్వహించి రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిందని మేయర్ విమర్శించారు. రాష్టంలో ప్రజలు కూటమి అరాచకాలు, రాజ్యాంగ ఉల్లంఘన లను గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ 40 ఏళ్ల విజనరీ నేత చంద్రబాబు నాయుడు తన పార్టీ సంప్రదాయాన్ని కొనసాగిస్తూరన్నారు. 6 నెలల పాలనలో అరాచకాలు,అప్పులు,డైవర్ట్ పాలిటిక్స్ తోపాటు చెప్పిన హామీలను ఒక్కొక్కటిగా ఇవి చేయలేమని చెపుతూ మండలి సాక్షిగా ప్రజలకు చెప్పిన విజనరీ నాయకులు చంద్రబాబు నాయుడు అని ఆమె ఎద్దేవాచేశారు.అధికార వికేంద్రీకరణ కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకువచ్చిన వాలేంటీర్ వ్యవస్థ ను తొలుత విమర్శించి,అధికారం కోసం వారికి వాడుకుని ఎన్నికలు ముగియగానే వారికి వెన్నుపోటు పొడిచిన ఘనత చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. సమావేశం లో వైసీపీ నాయకులు కుళ్లాయి స్వామి, కాకర్ల శీనా పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు రాప్తాడు విద్యార్థులు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడే రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాప్తాడు విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో జోషియా బేగం, ప్రగతి నక్షత్ర, భరత్ కుమార్, వీరేంద్ర, అండర్ 17 విభాగంలో లోకరాజు, లోహిత్ రాజు, లిఖిత, పవిత్ర ఎంపికైనట్లు పాఠశాల పీడీలు ఎన్ .కేశవమూర్తి, బి. రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు. 14 సంవత్సరాల లోపు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు చిత్తూరు జిల్లాలోనూ ,17 సంవత్సరాల లోపు త్రోబాల్ క్రీడా పోటీలు గుంటూరు జిల్లాలోను జరుగుతాయని వారు తెలియజేశారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు తమ పాఠశాల విద్యార్థు



లు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబ శివుడు ఉపాధ్యాయ ఉపాధ్యాయనీ బృందం, సీనియర్ క్రీడాకారులు ఆదినారాయణ, తరుణ్, ఓబులేసు అభినందనలు తెలియజేశారు.

# మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో ఒకరికి జీవితఖైదు... రూ.3 వేలు జరిమాన

**– బాధితురాలికి రూ. 10.50 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ**
**– ఈమేరకు అనంతపురం ఫోక్సో ట్రైల్ కేసుల కోర్టు జడ్జి తీర్పు వెలువరింపు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పుట్లూరు మండల కేంద్రానికి చెందిన తలారి రామాంజనేయులు ఏ మూగోడుకు మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో జీవిత ఖైదు, రూ.3000/- జరిమాన విధిస్తూ అనంతపురం ఫోక్సో ట్రైల్ కేసుల కోర్టు జడ్జి రాజ్యలక్ష్మి తీర్పు వెలువరించారు.బాధితురాలికి రూ. 10.50 లక్షల పరిహారం చెల్లించాలని ( 50,000/- )ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు.

## కేసు వివరాలు

పుట్లూరులో... 03.07.2020 తేదీ మధ్యాహ్నం ఆరు సంవత్సరాలు కల్గిన ఓ బాలిక తన తల్లి దండ్రులు కూలి పనులకు వెళ్లడంతో ఇంటి ముందు ఆడుకుంటోంది. చాక్లెట్ ఇస్తానని తలారి రామాంజనేయులు ఏ మూగోడు ఆశ చూపించి తన ఇంటిలోకి తీసికెళ్లి బాలికపై అత్యాచారం చేసినట్లు బాధితురాలి అమ్మమ్మ పిర్యాదు మేరకు అప్పటి పుట్లూరు ఎస్ ఐ వెంకట ప్రసాద్ కేసు నమోదు చేశారు. అప్పటి తాడిపత్రి డీఎస్పీలు శ్రీనివాసులు, .వెంకట శివారెడ్డి కేసును దర్యాప్తు చేసి అనంతరం స్పెషల్ సెషన్స్ జడ్జ్ పోఖ్సో ట్రైల్ కేసెస్ కోర్ట్ %% అనంతపురము నందు చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసు లో గౌరవ జడ్జి శ్రీమతి రాజ్యలక్ష్మి గారు సాక్షులను విచారించి నేరం రుజువైనందున నిందితుడికి జీవిత ఖైదు, రూ 3000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితురాలకు 10, లక్షల 50 వేల రూపాయలు ( 50,000/- )పరిహారం చెల్లించాలని ప్రభుత్వం ను జడ్జి ఆదేశించారు. ఈ కేసు ను స్పెషల్ పీపీ, ఈశ్వరమ్మ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురము రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సి ఎం ఎస్, సిఐ వెంకటేష్ నాయక్, పుట్లూరు, సీఐ .సత్య బాబు, సి ఎం ఎస్. ఎస్సై రామాంజనేయుల పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ నాగార్జున, పుట్లూరు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య లు సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరుపరచి, నిందితుడికి శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. జిల్లా ఎస్పీ వీరందర్నీ అభినందించారు.

# ఎస్సీ, ఎస్టీ యువతకు సబ్సిడి రుణాలు విరివిగా మంజూరు చేయాలి

**– ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ డా.సి.తిరుపాలు విజ్ఞప్తి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు రాయితీతో కూడిన స్వయం ఉపాధి రుణాలను విరివిరిగా మంజూరు చేయాలని జిల్లా పరిశ్రమ ల శాఖ నూతన అధికారి జిఎం శ్రీధర్‌ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ డా.సి. తిరుపాలు కోరారు. శుక్రవారం జిల్లా



పరిశ్రమల శాఖ కార్యాలయంలో జీఎం శ్రీధర్‌ను దళిత సంఘాల నాయకులు కలసి వినతి పత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ కరువుకు నిలయమైన ఉమ్మడి అనంతపురము జిల్లాలో వేలాది మంది ఎస్సీ,ఎస్టీ యువత ఉన్నత చదవులు చదువుకుని ఓ వైపు ఉద్యోగాలు రాక,మరో వైపు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ యువత ఆర్థికంగా బలోపేతం, ఉపాధి అవకాశాలు పొందాలంటే షరతులు లేకుండా సబ్సిడి రుణాలు మంజూరు చేయాలని ఆయన పరిశ్రమల శాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బండారు కుల్లాయప్ప, ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు నాగరాజు, ఓబులేసు లింగమ య్య, ఎమ్మార్పీఎస్ రాప్తాడు నియోజకవర్గ ఇంచార్జ్ మందల పకీరప్ప, పాల్గొన్నారు.

# దళితులు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టాలు మంజూరు చేయాలి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామ దళిత రైతులు దిలీప్, ఆంజనేయులు అనేక ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టాలు మం జూరు చేయాలని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు యల్లన్న అనంతపురము రూరల్ మండల తహశీల్దార్ మోహన్‌కుమర్‌కు విజ్ఞప్తి చేశారు. దళితులు సాగు చేసుకుంటున్న భూమిని తహశీల్దార్ మోహన్‌కుమర్ శుక్రవారం ఆకుతోటపల్లికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా యల్లన్న తహశీల్దార్‌తో మాట్లాడుతూ దళితులు గత 40 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నారని, మామిడి చెట్లు సాగు చేస్తూ వాటి ద్వారా జీవనం పొందుతున్నారు.నిరుపేదలైన ఎస్సీ కుటుంబాలకు ప్రభుత్వ భూమిని డిఫారం పట్టా మంజూరు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని తహశీల్దార్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు,కదిరప్ప, మల్లెల మల్లేష్ పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి తీరుతాం





## ఎంఎం హళ్లి గ్రామం నుండి జయపురం వరకు తారు రోడ్డు నిర్మిస్తాం

### ఉరవకొండ నియోజకవర్గం ప్రజలకు అభివృద్ధి పనులు చేయడానికి మొదటి కూలి నెంబర్ వన్ నేనే : రాష్ట్ర ఆర్థికశాఖ, వాణిజ్య, పన్నులశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నందు స్థానిక మండల పరిధిలోని ఎంఎం హళ్లి గ్రామం నుండి ఆత్మకూరు మండలం సిద్ధలాపురం గ్రామం వరకు బీటీ రోడ్డు ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి తీరుతామని, పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. ఎంఎం హళ్లిలో రూ.1.99కోట్లతో రోడ్డు ను నిర్మించి ప్రారంభించామని అన్నారు, నియోజకవర్గంలో ఐదు మండలాల్లో ప్రతి గ్రామానికి రోడ్లు, మౌళిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉరవకొండ నియోజకవర్గానికి మెదటి కూలిగా పనిచేస్తానని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని తెలిపారు. మంత్రిగా ఎక్కువ బాధ్యతలు పెట్టారని, సమయం అంతా విజయవాడ లో ఉన్నప్పటికీ నా గుండె చప్పుడు ఉరవకొండ నియోజకవర్గంలో ఉంటుందన్నారు. మీరిచ్చిన ఆశీర్వాదంతో గత వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిన, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తుండటం మీ అందరికీ గర్వకారణం అన్నారు. త్వరలోనే ఉరవకొండ నియోజకవర్గం లో అన్ని గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. పరిశ్రమలను తీసుకు వచ్చియువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఈ రెండు ప్రధాన అంశాల పైన దృష్టి పెడుతూ పని చేస్తానన్నారు. 2009 ఎన్నికలలో తాను గెలవడానికి ఎంఎం హళ్లి గ్రామమే కారణమని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ తో పాటు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ చౌదరి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, మండల ప్రధాన కార్యదర్శి జి శివయ్య, ఎంఎం హళ్లి టిడిపి నాయకులు కూడేరు మండలం డీలర్ల సంఘం అధ్యక్షుడు పూజారి రాజు, మాజీ మండల కన్వీనర్, దేవేంద్ర, ఏటీఎం అక్కులప్ప, వన్నూరు స్వామి, అక్కులన్న, కొండ, సంగప్ప, పోతులూరి, ఎం అక్కులప్ప, మండల తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల ప్రభుత్వ అధికారులు, భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మండల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కూడేరు ఆఫ్ గ్రేడ్ సిఐ రాజు తమ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మధ్యాహ్న భోజన పథకం పునరుద్ధరిస్తామని...

### ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించాలి

### విద్యార్థి సంఘాల డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గం, బొమ్మనహల్ మండలం, నేమకల్లు గ్రామానికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తానని ప్రజా వేదిక సాక్షిగా ప్రకటించాలని ఆర్ఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, జివిఎస్ఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి సాకె పురుషోత్తం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి అమలు చేస్తానన్న హామీని తక్షణమే ప్రకటించాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల మెస్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీల తో పాటు తల్లికివందనం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థిసంఘాలప్రతినిధులు పాల్గొన్నారు.

## వంద పడకల అసుపత్రి అభివృద్ధికి కృషి

### - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుత్తి, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ అసుపత్రిలో వందపడకల ఎర్పాటు కృషి చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అద్యక్షతన అసుపత్రి అబివృద్ధి సలహ మండల కమిటీ నియమకాలు జరిగాయి. ఈ సందర్భంగా అసుపత్రి అభివృద్ధి సలహా మండల కమిటీ చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మెంబర్ మునిసిపల్ చైర్మన్ జబ్బర్ మియా, మెంబర్ మరియు కన్వీనర్ అసుపత్రి సూపరింటెండెంట్ యల్లప్ప, మెంబర్ డి ప్రభాకర్, మెంబర్ వి హెమలత, మెంబర్ కె.శ్రీనివాసులు, మెంబర్ బి రమేష్, డా కృష్ణ గోపాల్ రెడ్డి నియమించినట్లు ప్రకటనలో తెలిపారు. అనంతరం అసుపత్రి లోని సమస్యలను సూపరింటెండెంట్ యల్లప్ప. కమీషనర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకేళ్లాగా ఎమ్మెల్యే స్పదింస్తూ అసుపత్రిలో ప్రస్తుతం 50 పడకలు ఉండగా 100పడకలు ఎర్పాటు తమవంతు కృషి చేస్తామని చేప్పారు. అంతేకాదు మరుగుదొడ్లు నిర్మాణాలు అసుపత్రిలో సి.సి రోడ్డు తదితరులు సమస్యలను అరోగ్య శాఖ మంత్రి దృష్టి కి తీసికేళ్లి పరిష్కారం చేసేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకులు గుమ్మనూరు ఈశ్వర్, గుత్తి ఇంచార్జి గుమ్మనూరు నారాయణ, పట్టణ అద్యక్షులు యంకె చౌదరి, మండల కన్వీనర్ బర్ధివలి, గోవిందు, ప్రతాప్, లాయర్ సోమ శేఖర్, రాజాతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాసులు (అసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ నెంబర్)



రమేష్ (ఆసుపత్రికి అభివృద్ధి సలహా మండలి కమిటీ నెంబర్)



## మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్ ను కలిసిన జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్ ని జనసేన రాష్ట్ర కార్యనిర్వాహన ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా రాజకీయాల గురించి చర్చించారు.





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో పర్యటించనున్న సందర్భంగా హెలిపాడ్ స్థలాన్ని, నిమ్మ కళ్ళు ఆంజనేయ స్వామి దేవాలయాన్ని, గ్రామసభ నిర్వహించే ప్రాంతాన్ని ఏర్పాట్లను ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టిడిపి నాయకులతో కలిసి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించారు.

అనంతపురం విద్య మేజర్ న్యూస్

## అమృత వర్షిని బాల కళ్యాణి ఆశ్రమంలో ఘనంగా గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామి రెడ్డి జన్మదిన వేడుకలు

### జననేత గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ నియోజకవర్గం ప్రజలకు ఆపద్బాంధవుడుగా, అభివృద్ధికి మారుపేరుగా.. గుంతకల్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకలు 30వ వార్డు వాల్మీకి పవన్, బోనాల ప్రకాష్ ఆధ్వర్యంలో పట్టణ సమీపంలో గల అమృత వర్షిని బాల కళ్యాణి ఆశ్రమంలో శుక్రవారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి మనవడు మంజునాథ్ రెడ్డి అన్న నైరుతి రెడ్డి అక్క కుమారుడు సూర్య తేజస్ రెడ్డి హాజరయ్యారు . సూర్య తేజస్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి ఆశ్రమంలో పిల్లలకు టిఫిన్ మరియు స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమాలో పాల్గొన్న వైసిపి నాయకులు 3వ వార్డు వాల్మీకి పవన్, బోనాల ప్రకాష్, నరసాపురం భాష, జహీర్ పురుషోత్తం దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వయసుపై విద్యార్థులకు అవగాహన

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి వేములపాడు గ్రామం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల యందు శుక్రవారం వైద్య సిబ్బంది విజయభాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివాహ వయసు పై అవగాహన కల్పించారు. వివాహ వయస్సు ఆడపిల్లలకు 18 సంసంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు అని, దీనిని అతిక్రమించిన వారు చట్ట రీత్యా శిక్షర్హులు అని ఆయన తెలిపారు. వైద్య పరీక్షలలో భాగంగా స్కానింగ్ కేంద్రములలో లింగ నిర్ధారణ చేయరాదని, కేవలం పిండం యొక్క ఆరోగ్య పరిస్తితి మాత్రం తెలపాలని, ఆడపిల్ల ఆణిముత్యమని, ఆడపిల్లను పుట్టనిద్దం, బ్రతకనిద్దం, ఎదగనిద్దం అని వినాల నినాదాల ద్వారా విద్యార్థులకు అవగాహన పెంచారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి నిర్మల వైద్య సిబ్బంది షబ్బీర్ అహ్మద్, విజయలక్ష్మి, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ అమరాపురం పోలీస్ స్టేషన్లను ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు పోలీసు స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణపై పరిశీలించారు రిసెప్షన్ సెంటర్,లాకప్ గదులను పరిశీలించి పోలీసు స్టేషన్లకు వచ్చే పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డు పక్కాగా ఉండేలా చూసుకోవాలన్నారు.పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను సి.ఐ.రాజ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు ఇసుక... మట్కా,గుట్కా,పేకాట, అక్రమ మద్యం అమ్మకం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. బాల్య వివాహాలు,సాంఘిక దురాచారాలకు అడ్డుకట్ట వేయాలన్నారు మహిళలు చిన్నారులపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు మడకశిర రూరల్ సిఐ రాజ్ కుమార్,ప్రదీప్ కుమార్,సిబ్బంది ఉన్నారు.

## జోరుగా పార్టీ సభ్యత్వ నమోదు

తనకల్లు, మేజర్ న్యూస్: కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని గోల్లవారిపల్లి దళిత వాడలో తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమం జోరుగా కొనసాగించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ నూరు రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయలకు ప్రమాద బీమా తో పాటు అన్ని సదుపా యాలు ఉంటాయని తెలియజేశారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల చెందిన కూలిదారులు, వాహనదారులు, ఈ సభ్యత్వం ఉన్న ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి శ్రీనివాసులు, జనార్ధన్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, సుబహాన్ ,రాజారెడ్డి, ఖాదర్ బాషా, మా భాష ,కలాం భాష, బాబయ్య, షాకీర్, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

### ఒకే సామాజిక వర్గానికి కొమ్ముకాస్తున్న

## గతంలో ఉన్న కూడేరు సిఐ శివ రాముడు

**– రాష్ట్ర సెక్రెటరీ గుజ్జల లక్ష్మణ్ , రాయలసీమ ఇంచార్జ్ మోపిరి**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గత నెల 30న అనంతపురం జిల్లా కూడేరు మండలం జయపుర గ్రామంలో వాల్మీకి బోయలు ఒంటరిగా నివసిస్తున్న ఎరుకలి కుటుంబం ఎరుకల లక్ష్మీదేవి, ఆమె భర్త ఎరుకల సంజీవరాయుడి పై ఏడుగురు వాల్మీకి బోయలు కలిసి మూకుమ్మడిగా దాడి చేయడం జరిగింది. ఈ విషయంపై నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కు వెళ్లి వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేపించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కు సంబంధించిన డిఎస్పి విచారణ చేయడం జరిగినది. అయినప్పటికీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినటువంటి సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ రాముడు బోయ వాల్మీకి సామాజిక వర్గానికి చెందినటువంటి వారు కాబట్టే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నీరు కార్చే భాగంలో అదే సమయంలో వారి సామాజిక వర్గానికి చెందినటువంటి వారి కోసం కౌంటర్ కేసు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అక్కడ ఆ గొడవకు ఎటువంటి కారకురాలు కాకపోయినప్పటికీ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మారెక్క అలియాస్ అనురాధ మీద తప్పుడు కేసు బనాయించడం జరిగింది. ఇటువంటి తప్పుడు కేసులు కట్టినటువంటి కూడేరు మండల సిఐ శివరాముడు ని ఎటువంటి ఎంక్వయిరీ లేకుండా తక్షణమే సస్పెండ్ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర , జిల్లా నాయకులు సూర్య, కర్నూలు అధ్యక్షులు కుశలన్న, నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగసారి సుంకన్న, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు.

## ప్రమాదంలో మృతిచెందిన దళిత కుటుంబాలను సీఎం ఆదుకోవాలి..

**జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ రామావత్ చందు నాయక్**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సీఎం ప్రమాదంలో మృతిచెందిన దళిత కుటుంబాలను ఆదుకోవాలని జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ రామావత్ చందు నాయక్ డిమాండ్ చేశారు. శనివారం అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం నేమకల్లు గ్రామానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించడానికి అవకాశం కల్పించాలన్నారు. గార్లదిన్నె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎనిమిది కుటుంబాలకు ప్రభుత్వ పర్మినెం ట్ ఉద్యోగం, 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, అలాగే గాయ పడిన ఐదు మందికి 10 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రిని కలిసే అవకా శం ఇవ్వాలని, బాధితులకు న్యాయం జరిగే వరకూ జై భీమ్ రావ్ భారత్ పార్టీ దశలవారీగా ఉద్యమిస్తుందని చందు నాయక్ అన్నారు.



# గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొన్నారు

- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం..
- ముద్దలాపురం వద్ద 16ఎం.ఎల్.డి కెపాసిటీ వాటర్ ప్లాంట్ ట్రైల్ రన్ ప్రారంభం..
- 2017లో సీఎం చంద్రబాబు 16ఎం.ఎల్.డి ప్లాంట్ మంజూరు చేశారు..
- గత ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా పనులు జరగలేదు..
- కూటమి వచ్చిన ఐదు నెలల్లోనే ప్లాంట్ పూర్తి చేశాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం మేజర్ న్యూస్** : అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని పలు కాలనీల ప్రజలు వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన తాగునీటి కష్టాలు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరానికి తాగునీటి సరఫరా చేసే ముద్దలాపురం వాటర్ ప్లాంట్ వద్ద 16 ఎం.ఎల్.డి. ప్లాంట్ ట్రయల్ రన్ ను ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం ట్రైల్ రన్ ను పరీక్షించారు. ప్లాంట్ నిర్మాణ పనులు.. నీటి శుద్ధి తదితర వాటిని ఎమ్మెల్యే పరిశీలించారు. గతంలో నగర జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి.. ప్రస్తుతం 61ఎం.ఎల్.డీకి అదనంగా 16ఎం.ఎల్.డి ప్లాంట్ ను మంజూరు చేశారని ఈ సందర్భంగా దగ్గుపాటి తెలిపారు. 2017 టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో 16 కోట్ల రూపాయలతో ఈ పనులు చేపట్టారని వివరించారు. అయితే గత ఐదేళ్లలో ఈ పనులు ముందుకు సాగలేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఈ పనులు పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం 23డివిజన్లకు ప్రతి రోజు తాగునీరు అందుతోందని.. మరో 27డివిజన్లకు రోజు మార్చి రోజు తాగునీరు వస్తోందన్నారు. ఇక నుంచి ప్రతి డివిజన్ లోనూ ప్రతిరోజు తాగునీరు అందుతుందన్నారు. ఇప్పటికే ఉన్న 61ఎం.ఎల్.డి.తోపాటు ఇప్పుడు అందుబాటలోకి వచ్చిన 16ఎం.ఎల్.డి ద్వారా మొత్తం అనంతపురం నగరంతో పాటు నారాయణపురం పంచాయతీ దాహార్తిని తీరుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న మోటర్ల



మరమ్మతులు ఇతర సమస్యల్ని అధిగమించి.. నిరంతరాయంగా తాగునీరు అందించే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇంజనీరింగ్ అధికారులు నరసింహ, రాధాకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, మాజీ కార్పొరేటర్లు సరిపూటి రమణ, గుర్రం నాగభూషణ, పావురాల శేఖర్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు నలబోలు మధు రాయల్, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, బీసీ సంఘం నాయకుడు జోగి రాజేంద్ర, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, బండి కాశీ విశ్వనాథ్, తమ్మినేని వేణు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్లకు పనిభద్రత కల్పించాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విద్యుత్ మీటరు రీడర్లకు పనిభద్రత కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం నగరంలోని విద్యుత్ ఎస్ఈ కార్యాలయం వద్ద రీడర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలకు ఉన్న శ్రద్ధ చూపిస్తోంది తప్ప, వాటిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న మీటర్ రీడర్స్ ను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు, డిగ్రీ,పీజీ లు చదువుకున్న యువకులు ఉద్యోగాలు రాక పొట్టకూటి కోసం ఈ వృత్తిని ఎంచుకుని అనేక సంవత్సరాలు నుండి చేస్తూ ఉన్నారన్నారు. ఉన్నట్లుండి స్మార్ట్ మీటర్లు బిగిస్తే వీరి పరిస్థితి ఏందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, 7 రోజులలోనే 100% పూర్తి చేయమని ఒత్తిడి చేయడం సరైంది కాదన్నారు.మీటర్ రీడర్స్ కి ఇవ్వాల్సిన పీస్ రేటు కాంట్రాక్టర్లు సరిగా ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారన్నారు. కార్మికులకు




నేరుగా ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు, విద్యుత్ శాఖ అధికారులు,ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు చిరంజీవి,ఏపీ మీటర్ రీడర్స్ రాష్ట్ర కోశాధికారి రమేష్,జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రాము,సుబ్రహ్మణ్యం,నాయకులు సలీం,పవన్ కుమార్,దేవా తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కార్తీక మాసం మాస శివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం అనంతపురం మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, బస్మాభిషేకం, గంధాభిషేకం, ద్రవ్యాభిషేకం, అన్నాభిషేకం, పరమేశ్వరుడికి ఎంతో ప్రీతిప్రథమైన బిల్వాభిషేకం గావించారు. ప్రత్యేక పూజలు భక్తులు పాల్గొని స్వామివారి కృపనకు పాత్రులయ్యారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ గావించినట్లు ఆలయ ఈవో రమేష్ బాబు తెలిపారు.





## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గం ఎన్నిక

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో నూతన కార్యవర్గం ఎన్నికను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ సమక్షంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ క్రమంలో బికేఎంయు అనుబంధ సంఘం జిల్లా నూతన అధ్యక్షులుగా కుల్లాయప్ప, ప్రధాన కార్యదర్శిగా బాలస్వామిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# 104ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

## సమస్యలు పరిష్కరించాలని మంత్రి సవితమ్మకు వినతిపత్రం అందజేత

గోరంట్ల, మేజర్ న్యూస్ : 104 ఉద్యోగుల సమస్యలను, డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ దృష్టికి గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమస్యలను తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పీహెచ్ సి ద్వారా కేవలం 50 లేదా 60 వేల ఖర్చుతో నిర్వహించి, ప్రజాధనం వృధా కాకుండా చూడాలన్నారు. సకాలంలో వేతనాలను చెల్లించాలని అరబిందో యజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ ఈఎస్ఐలను తిరిగి చెల్లించాలని ఉద్యోగుల యజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్ల తీసుకొని ఉద్యోగులకు తక్షణమే న్యాయం చేయాలని కోరారు. వాహనాలకు ఫిట్నెస్ ఇన్సూరెన్సులు వెంటనే చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి



సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో 104 వాహన సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్ల లక్ష్మీపతి జనార్ధన్, డ్రైవర్ రామమోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి మీడియా కో-ఆర్డినేటర్గా ప్రణయ్ రెడ్డి నియామకం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ గా హిందూపురం ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి శుక్రవారం సడ్లపల్లి ప్రణయ్ రెడ్డిని నియమించారు. గత 7 సంవత్సరాలుగా వైసీపీలో మీడియా కో-ఆర్డినేటర్ గా కొనసాగుతున్న ప్రణయ్ రెడ్డికే మరో సారి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేణురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై ఎంతో నమ్మకంతో మీడియా కో-ఆర్డినేటర్ గా అవకాశం కల్పించినందుకు ప్రణయ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రణయ్ రెడ్డి నియామకం పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీని కలిసిన నూతన డిఎస్పి



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : పుట్టపర్తి మహిళా పోలీస్ స్టేషన్ నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బిఆదినారాయణ, జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ చాంబర్లో, జిల్లా ఎస్పీ వి.రత్నని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఒంగోలు నుండి శ్రీ సత్య సాయి జిల్లాకు బదిలీపై వచ్చారు.

## బుగ్గ రామలింగేశ్వరునికి లక్ష బిల్వార్చన

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని శుక్రవారం స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. అర్చకులు శంకరయ్య, గిరీష్, నందు కలసి శివపార్వ తులకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, సతీమణి ఉమా రెడ్డి హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమ శివుని కనులారా దర్శించుకున్నారు.



## కొండూరు మహిళ హత్య కేసును ఛేదించిన లేపాక్షి పోలీస్



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొండూరు గ్రామంలో గత 27వ తేదీ తెల్లవారుజామున వివాహిత హత్య చేసిన సంఘటన కేసును పోలీసులు చేదించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కొండూరు గ్రామంలో భార్య హత్య కేసులో రాజశేఖర్ తన భార్య ఈశ్వరమ్మ వివాహేతర సంబంధం ఉందని అనుమానంతో గొడవపడి కోపంలో తన పుట్టిన ఊరు అయిన కొండూరు గ్రామంలో మృతురాలి అన్న శంకరప్ప ఇంట్లో కాపురం ఉన్న సమయంలో తన దగ్గర ఉన్నటువంటి సుర కత్తితో తానే హత్య చేసినట్లు విచారణలో అంగీకరించాడు. ఈ దాడి కారణంగా భార్య మృతి చెందిందని పోలీసులు తెలియజేశారు. మృతురాలి తండ్రి అయిన తిప్పన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసు, సిబ్బందికి నిందితుడు గురించిన సమాచారం ప్రకారం తెలుసుకొని, 28.11.2024 మూడు గంటల 30నిమిషాల సమయంలో లేపాక్షి గ్రామ శివారులో అరెస్టు చేసి నిందితుడి వద్ద రక్తపు మరకలు ఉన్న సుర కత్తి, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. తదనంతరం నిందితుని కోర్టుకు హాజరు పరిచారు.

## ఎన్ఎస్పిఆర్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




హిందూపురం, మేజర్ న్యూస్ : స్థానిక ఎన్ఎస్పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో శుక్రవారం సామాజిక మాధ్యమాల దుర్వినియోగం-యువతపై సైబర్ నేరాల ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రగతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇ రాజశేఖర్, అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ జి శ్రీనివాసరెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ జీఆర్ సిద్దు, అదనపు గవర్నమెంట్ ప్లీడర్ ఆర్ సుదర్శన్, న్యాయవాదులు సంతోషిని, కళావతి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి యువత సైబర్ నేరాలపై అవగాహన, అప్రమత్తత కలిగి ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లకు వచ్చే నిరుపయోగ లింకులను టచ్ చేయడం ద్వారా అనేక ప్రమాదాల బారిన పడతారన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాల సృష్టించే ప్రలోభాల్ని,పన్నాగాన్ని ధైర్యంగా తిప్పి కొట్టాలన్నారు. విద్యార్థి యువత తమ వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యశోదా దేవి, హేమా మారుతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బీ.నరసింహులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

## రామాలయం అభివృద్ధికి రూ.15లక్షలు

### - కోడూరులోని కళ్యాణమండపం పూర్తిగా నిర్మిస్తాం

### - కనకదాసు జయంతిలో ఎంపి పార్థ సారథి

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిదిలోని పెద్దనపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన కనకదాసు జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపి పార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనకదాసు విగ్రహం ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. అనంతరం ఎంపి పార్థసారది మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటు కోసం స్థలాన్ని విరాళంగా ఇచ్చిన రైటైడ్ ఎంఈఓ శ్రీరాములు వారి కుటుంబ సభ్యులు సుమారు 4 సెంట్లు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని ఎంపీ అభినందించారు. అలాగే పెద్దనపల్లి గ్రామంలో వెలిసిన శ్రీరామదేవాలయ నిర్మాణానికి రూ.15లక్షలు ఇస్తానని ప్రకటించారు. అలాగే కోడూరు తోపులో అర్ధాంతరంగా ఆగిన కళ్యాణ మండపం పూర్తి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలక్రిష్ణ పీఏ బాలజీ, మండల కన్వీనర్ రంగారెడ్డి, టీడిపి నాయకులు నందీశప్ప, శేఖర్, బేకరీ గంగాధర్, విజయ్, మల్లికార్జున, కురుబ సంఘం నాయకులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

